చైతన్యరథం



## జగన్ ఓటమి సంతకంగా

# వైసీపీ మేనిఫెస్టో-2024

మేనిఫెస్టోపై 1.36 గంటలపాటు జగన్‌రెడ్డి పసలేని ప్రసంగం

2019 ఎన్నికల హామీలు ఇచ్చిన మేరకు అమలు చేయలేకపోయానని వ్యక్తమైన అపరాధ భావన

2024 మేనిఫెస్టోలో ఏమి చేయగలడో చెప్పలేని సందిగ్ధత

సంక్షేమ, అభివృద్ధి రీతులను మార్చలేనన్న నిస్సహాయత

ఎన్నికలకు ముందు మేనిఫెస్టో విడుదల ప్రసంగంలో కనిపించని ఆత్మ విశ్వాసం

తన గత ఐదేళ్ల పాలనా నిర్వాకాల ప్రభావంతో వెల్లడైన బేలతనం

మాయమైన నవరత్నాల ఊసు

తాజా మేనిఫెస్టోలో నవరంగాలంటూ కొత్త పల్లవి

నవ్యత, స్పష్టత, దిక్సూచి లేక నిస్సారంగా మేనిఫెస్టో

అసత్యాల ఆత్మస్తుతి, అబద్ధాలు, పరనిందతో సాగిన వైనం

చెప్పుకోడానికి చేసిందేమీలేక, ఏం చెప్పుకోవాలో తెలియక తీవ్ర గందరగోళం

మేనిఫెస్టో పవిత్ర గ్రంథమంటూనే.. గత హామీల అమలు వైఫల్యానికి కారణాలు చెప్పని ప్రవచనం

తాను చేసింది.. తండ్రి వైఎస్సార్ కూడా చేయలేదన్న స్వోత్కర్ష

వైసీపీ శ్రేణులు, నాయకులను నిశ్చేష్టులను చేసిన..

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఓటమి సంతకం



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఏపీని ఓ సైకో పాలిస్తున్నారు. అరాచక పాలనతో ప్రజలను ఆగం చేస్తున్నారు. ప్రజలను ఇబ్బందులు పెట్టడమే జగన్ పని. రాష్ట్రంలో దొంగలు పడ్డారు.. అందరం కలిసి కాపాడుకోవాలి. ఐదేళ్లపాటు ప్రజలు అనేక బాధలు పడ్డారు. రూ.10 ఇస్తూ.. రూ.100 దోచేశారు. నేను వస్తే పెట్టుబడులు వస్తాయి. జగన్ వస్తే గంజాయి, డ్రగ్స్, జే బ్రాండ్ వస్తోంది. ఉద్యోగం కావాలా? డ్రగ్స్ కావాలో మీరే తేల్చుకోండి. నేను కూడా పోరాటం చేయకుంటే రాష్ట్రం నష్టపోతుంది. రాష్ట్రాన్ని కాపాడాలనే ఏకైక ధ్యేయంతో పనిచేస్తున్నా.

- నారా చంద్రబాబునాయుడు

అది మేనిఫెస్టో కాదు...
**జగన్ రాజీనామా లేఖ!**
- యువనేత లోకేష్ ఎద్దేవా

13

**పింఛన్ల కోసం వచ్చి ఒక్క ప్రాణం పోయినా సీఎస్‌దే బాధ్యత**
- ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలంటూ సచివాలయంలో ఎన్డీఏ నేతల ధర్నా

11

**జగన్‌కు ఓటడిగే అర్హత లేదు**
కాకినాడ రూరల్ ప్రచారసభలో పవన్ కళ్యాణ్

7



# ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం

- సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో వెలవెల
- చెల్లి పసుపుచీర కట్టడం తప్పేనా... ఇదేం దరిద్రం?
- నేరాలు చేయడంలో జగన్ రెడ్డి పీహెచ్‌డీ చేశాడు
- చిల్లరగాళ్లను ఇంటికి పంపించాలి
- అమరావతి పూర్తిచేస్తే అప్పు చేయాల్సిన పనిలేదు
- ఆడబిడ్డలకు అవకాశాలిచ్చింది టీడీపీనే
- కోవూరు ప్రజాగళం సభలో చంద్రబాబు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

3



# చేతులెత్తేసిన జగన్‌రెడ్డి!

- 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల
- ఇక నా వల్ల కాదంటూ సాగిన జగన్ ప్రసంగం
- సంక్షేమ భారాన్ని ఇక మోయలేనన్న ముఖ్యమంత్రి
- పింఛన్లు, అమ్మఒడి, రైతు భరోసాల్లో నామమాత్రపు పెంపు
- రూ.250 అదనపు పింఛన్‌కు అవ్వా, తాతలు నాలుగేళ్లు వేచి ఉండాలి.
- స్వయంగా వెల్లడించుకున్న ఐదేళ్ల అసమర్ధ పాలన
- తప్పుడు అంకెలతో, అసత్యాలతో చంద్రబాబు పాలనపై ఆరోపణలు
- వెలవెలబోయిన గత నవరత్నాలను నవరంగాలుగా మార్చిన తీరు
- గత హామీల అమలు వైఫల్యానికి ప్రజలకు కారణాలు చెప్పని అనైతికత
- కనిపించని అక్షరాలతో 6 పేజీల మేనిఫెస్టోను 2 పేజీలేనంటూ పచ్చి అబద్ధం
- వైసీపీ నేతలను, శ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసిన మేనిఫెస్టో, జగన్ ప్రసంగం
- జగన్‌పై జగన్‌కే నమ్మకం లేదని నిర్ధారించిన మేనిఫెస్టో

4

ఎట్టకేలకు జగన్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల చేశాడు.. తనలో కలిగిన అపరాధ భావాన్ని దిగమింగుకుంటూ! గత ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని భంగం చేశానని జగన్‌కు తెలుసు. భంగపడిన వాగ్దానాలనే ఏరికూర్చి ఇవ్వాల్సి రావడంతో -అబద్ధాల మేనిఫెస్టోను ప్రజలు నమ్ముతారో లేదోనన్న భయంతోనే జగన్ కనిపించడం.. ఎన్నికలకు ముందే సొంత పలుకులతో ఓటమి సంతకం చేసినట్టే. పవిత్ర గ్రంథాలతో పోల్చిచెప్పిన తన మేనిఫెస్టో పవిత్రత పట్ల జగన్‌కే నిబద్ధత లేదన్న విషయానికి -ఆయన బెరుకు ప్రవర్తనే రుజువర్తనం!

మరిన్ని కథనాలు లోపలి పేజీల్లో

87 కౌంట్‌డౌన్

**కామెంట్రీ**



2024 ఎన్నికలకు సంబంధిచి వైసీపీ దగా మేనిఫెస్టోనే విడుదల చేసింది. గత ఐదేళ్లుగా రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని ఉటంకిస్తూనే.. అధికారమిస్తే మరో ఐదేళ్లూ అదే దౌర్భాగ్యాన్ని కొనసాగిస్తానని నిస్సిగ్గుగా ప్రకటించుకోవడం -జగన్ ప్రత్యేకతగా చెప్పుకోవాలి.

తెరిచిచూడ మేనిఫెస్టో
ఏమున్నది జగన్'దగా!
అటుతిరిగీ ఇటుతిరిగీ
ముందువెనుక దగాదగా!!

రత్నాలను పక్కనెట్టి
రంగాలను తెచ్చినావు!
చేసిందే చేస్తనంటూ
వీరంగం తొక్కినావు!!

ఐదేళ్లుగా అణగదొక్కి
నవ్యాంధ్రను నలిపినావు!
ప్రజల బాధ చెప్పుకునే
వేదికలే కూల్చినావు!!

మరోసారి విధ్వంసం
కానివ్వదు విపక్షం
అహంబావి కోటగోడ
కుప్పకూల్చు ప్రజాగ్రహం?

-మహాదేవ

మద్య నిషేధం చేయకుండా
**ఓట్లెలా అడుగుతావు?**
జగన్‌రెడ్డిని నిలదీసిన చంద్రబాబు

7

**లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలి**
పింఛన్ల పంపిణీపై ఈసీ కీలక ఆదేశాలు

12

ఓటుకు వెలకట్టొద్దు,
**అదే మన ఆయుధం**
- ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందాం
- స్వర్ణాంధ్ర సాకార యాత్ర సభల్లో బాలకృష్ణ పిలుపు

7

## పనిచేయాలనే తపన, పట్టుదలతో వచ్చా!

- పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం
- హక్కులపై అడిగితే దళితులను చంపేస్తున్న జగన్!
- మంగళగిరిలో స్వర్ణకార భవన్ ఏర్పాటుచేస్తాం
- రచ్చబండ సభల్లో లోకేష్

5



చైతన్యరథం

# ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతావ్ జగన్!?

- మాటా మడమా కాదు, మేనిఫెస్టోనే తప్పావ్
- పవిత్ర గ్రంథమంటూనే అబద్ధాల హామీలా?
- మద్య నిషేధంపై మాటేమైందని నిలదీత
- ప్రజాగళం సభలో విరుచుకుపడిన చంద్రబాబు
- వైసీపీ దొంగలను తరిమికొట్టాలని పిలుపు
- 'సూపర్' దెబ్బకు నవరత్నాలు వెలవెల అని వ్యాఖ్య
- బెడిసికొట్టిన బ్యాండేజ్ డ్రామా అని ఎద్దేవా
- ఆత్మకూరు ప్రజాగళం.. ప్రభం'జనం'..



అత్మకూరు (చైతన్యరథం): రాష్ట్రంలో దొంగలు పడ్డారు. రాష్ట్రప్రజలు సంఘటితమై దొంగలను తరిమి కొట్టి రాష్ట్రాన్ని కాపాడుకుందామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ఏం చేయగలడో చెప్పలేక జగన్మోహన్‌రెడ్డి చేతులెత్తేశాడని ఎద్దేవా చేశారు. నెల్లూరు జిల్లా అత్మకూరులో శనివారం నిర్వహించిన ప్రజాగళం సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు అత్యంత కీలకం. రాష్ట్ర భవిష్యత్‌ను మార్చబోయేవి' అని సూచించారు. ఇప్పటివరకు 54 సభల్లో పాల్గొన్నానని, ప్రతి సభలోను రాతియుగం పోయి స్వర్ణయుగం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. 'కూటమివస్తే అభివృద్ధి.. జగన్‌వస్తే అరాచకం. ఐదేళ్ల ప్రజలు ప్రశాంతంగా లేరు. జీవితాలన్నీ తారుమారయ్యాయి. సైకో జగన్, ఏ2 విజయ్ సాయిరెడ్డి, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల తప్ప మరెవ్వరూ బాగుపడలేదు. మన మేనిఫెస్టో 'సూపర్' సిక్స్. జగన్ మేనిఫెస్టోని చూస్తే.. ఇంతకన్నా చెయ్యలేనని చేతులెత్తేసినట్టే ఉంది. ఒక నాయకుడికి దక్షత ఉండాలి. సంపద సృష్టించాలి. ప్రజలకు పంచాలి. కాని జగన్‌రెడ్డి తెలుగుజాతికి ద్రోహం చేసిన వ్యక్తి. అతనేమీ చెయ్యలేదు' అని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో యువతకు ఉద్యోగాలు వచ్చాయా? జాబ్ క్యాలండర్ వచ్చిందా? డీఎస్సీ పెట్టాడా? పరిశ్రమలు వచ్చాయా? అని ప్రజలను ప్రశ్నిస్తూ.. జాబు రావాలంటే బాబు రావాలని, గంజాయి కావాలంటే జగన్ ఉండాలని అన్నారు.

## జగన్ అంటే ఘోరాలకు బ్రాండ్

చంద్రబాబు అంటే ఒక బ్రాండ్. అభివృద్ధి చేసి చూపించాను. అభివృద్ధి జరిగితే ప్రభుత్వానికి ఆదాయం. వాటితో సంక్షేమం చేయవచ్చు. ఇది ఆర్థిక వ్యవస్థలో రహస్యం. కాని జగన్ ఎక్కడ చదువుకున్నాడో తెలియదు. నేరాలు, ఘోరాలు చేయడంలో పీహెచ్‌డీ చేశారు అని దుయ్యబట్టారు. ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మ ఎలా వేసుకుంటాడని ప్రశ్నించారు. భూరక్షణ చట్టం అని ఒకటి తెచ్చి.. ప్రజల వ్యక్తిగత ఆస్తులను కబళించేందుకు జగన్ ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడని చంద్రబాబు హెచ్చరించారు. 'ఆనం రాంనారాయణ రెడ్డి అభివృద్ధి చేసి నిరూపించిన వ్యక్తి. మళ్లీ ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయాలి. వేం రెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవాభావంతో పని చేసే వ్యక్తి. సంపాదించిన డబ్బులు ప్రజలకు ఖర్చు చేసే వ్యక్తి. ఆయనకు వ్యతిరేకంగా పోటీ చేసిన వ్యక్తి మనకు అవసరమా? ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది. మీ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి అని చంద్రబాబు సూచించారు.

## 'సోమశిల' ప్రమాదంలో పడ్డా పట్టించుకోలేదు

సోమశిల ప్రాజెక్టు 36 నుంచి 78 టీఎంసీలకు పెంచిన వ్యక్తి ఎన్టీఆర్. కండలేరు ప్రాజెక్టు కట్టి.. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా దాదాపు 146 టీఎంసీలతో పెన్నా డెల్టాను సుస్థిరం చేసిన పార్టీ టీడీపీ. తెలుగుగంగ నీళ్ల చెన్నైకి వెళ్లే ముందు సోమశిలకు రావాలి. కండలేరు నిండిన తరువాతే చెన్నైకి తీసుకుపోవాలని ఎన్టీఆర్ చొరవ చూపించారు.




శ్రీశైలం నుంచి 45 టీఎంసీలు నీళ్ల తీసుకువచ్చాను అని గుర్తు చేశారు. సోమశిల ఎప్రాన్ ప్రమాదంలో ఉందని, ఆ ప్రాజెక్టుకు రూ.95 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. రేపు వరదలకు ప్రాజెక్టు కొట్టుకుపోతే ఏంటి పరిస్థితి? వ్యవసాయ మంత్రికి గనుల మీదున్న శ్రద్ధ సేద్యం మీద లేదుని దుయ్యబట్టారు. రైతు భరోసాగా వైసీపీ ప్రకటించిన మొత్తంలో కోతలు పెట్టిందని, మనం రూ.20వేలు అన్నదాతకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సబ్సిడీలో యంత్రాలు, పనిముట్లు ఇస్తామని, వ్యవసాయ ఆధునీకరణకు చర్యలు చేపడతామన్నారు. జగన్ వ్యవసాయాన్ని రాతియుగానికి తీసుకొచ్చాడని అంటూ, నేడు జగన్ మేనిఫెస్టోలో రైతుల గురించి ఏమీ చెప్పలేదని దుయ్యబట్టారు. కూటమి అధికారంలోకి వస్తే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసామని, పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానిస్తామని, ప్రతి ఎకారాకూ నీళ్లిస్తామని హామీ ఇచ్చారు.

## మేనిఫెస్టోపై మాట తప్పాడు

జగన్ మాట తప్పాడు, మడమ తిప్పాడు. మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్నాడు. 99.05 శాతం హామీలు చేశానని చెప్పాడు. కాని ప్రజల ఆదాయం పెరగలేదు. ఖర్చు పెరిగాయి. మద్యపాన నిషేధం హామీ ఏమయ్యింది? మద్యపాన నిషేదం చేసిన తరువాతే ఓటు అడుగుతానన్న మాటేమైంది? ఇవి మర్చిపోయి ఓటెలా అడుగుతాడని చంద్రబాబు ప్రశ్నించారు. గులకరాయి డ్రామాలో ఎన్నికల చివరి వరకూ బ్యాండేజ్ తీయకుండా సింపతీ కొట్టేద్దామన్న జగన్ ప్లాన్.. అంతా ఎద్దేవా చేయడంతో ఆవిరైపోయిందన్నారు. జగన్ నుదుటిన గాయం కూడా కనిపించడం లేదని, బాబాయ్ గొడ్డం, కోడికత్తితో డ్రామాలాగే గులకరాయి డ్రామా అభాసుపాలైందని ఎద్దేవా చేశారు.

## ప్రజల నెత్తిన రూ.14 లక్షల కోట్ల అప్పు

జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.14 లక్షల కోట్ల అప్పు పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యవసరాల ధరలు, పెట్రోల్ డీజిల్, కరెంట్ చార్జీలు, చెత్త మీద పన్ను, పన్నుల భారం పెంచాడని, ఇచ్చింది రూ.10 అయితే, దోచింది రూ.100 అని దునుమాడారు.

## సూపర్-6 దెబ్బకు వెలవెలబోతున్న నవరత్నాలు

మళ్లీ బాదుడు లేని రాష్ట్రం రావాలంటే కూటమి రావాలి. గంజాయి, జేబ్రాండ్స్ పోవాలంటే కూటమి రావాలి. యువత మేలుకో, ఉద్యోగాలు రావాలంటే కూటమి రావాలి. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. మెగా డీఎస్సీమీదే మొదటి సంతకం పెడతా. నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తా. ఐదేళ్లల్లో అభివృద్ధిని చూపించి చరిత్ర తిరగరాస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'సమయం 12 రోజులే ఉంది. సైకిల్ ఎక్కి జనసేన, బీజేపీ జెండాలు పట్టుకొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి' అని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ దెబ్బకి జగన్ నవరత్నాలు వెలవెల పోతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రతి మహిళకు రూ.1,500 ఇస్తామని, రూ.15వేలు తల్లికి వందనంగా ఇస్తామన్నారు ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తామని, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు.

## ఎస్టీ మహిళను అవమానించారు

మున్సిపల్ ఛైర్మన్ వెంకట రమణ పార్టీ మారితే అవమాన పరిచారు. నెత్తిన రూ.1 పెడితే 5 పైసలు కూడా విలువ చెయ్యదని యానాది మహిళను కించపరిచేలా మాట్లాడారు. కాని జగన్‌రెడ్డి నెత్తిన రూ.1 పెడితే ఎవరైనా దుర్మార్గుడిని కొంటారా? మీ నాన్నే నిన్ను చూసి భయపడి బెంగుళూరు పంపారు. నీ తల్లికే నువ్వు అన్నం పెట్టని వాడువి, దేశాన్ని ఉద్ధరిస్తావా? అని చంద్రబాబు నిలదీశారు.

## 'సోమశిల' హైలెవెల్ కెనాల్ పూర్తి చేస్తాం

సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తి చేస్తామని, సోమశిల ఉత్తర, దక్షిణ కాల్వలకు లైనింగ్ పనులు చేయిస్తామన్నారు. పరిశ్రమలు రావాలని, 4 లైన్ల రోడ్ తెస్తాం. 1,025 టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తాం. ట్రామా కేర్ సెంటర్ 250 పడకల ఆసుపత్రి నిర్మిస్తాం. ఆత్మకూరు అభివృద్ధి బాధ్యత మాది అని చంద్రబాబు వరాలు కురిపించారు. ఆనం వెంకట రమణరెడ్డి, వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించే బాధ్యత మీదే. కొమ్ము లక్ష్మణనాయుడు, బొలినేని కృష్ణయ్య, విజయరామిరెడ్డి అందరూ పని చేస్తున్నారు. ధనుంజయ్ కూడా పార్టీలో చేరారు. కలిసికట్టుగా కూటమిని గెలిపించండి, అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.







చైతన్యరథం



# ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం

కోవూరు (చైతన్యరథం): జగన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో చూస్తే ఎన్నికల ముందే రాజకీయ అస్త్రసన్యాసం చేసినట్లుగా కనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు ఎద్దేవా చేశారు. టీడీపీ సూపర్‌హిట్ 'సూపర్ సిక్స్' ముందు జగన్‌రెడ్డి మేనిఫెస్టో వెలవెల బోయిందన్నారు. హామీలను అమలుచేయడం తన వల్లకాదని జగన్ చేతులెత్తేశాడన్నారు. నెల్లూరుజిల్లా కోవూరులో శనివారం జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ... జగన్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. వచ్చేనెల 13న సైకో జగన్ ఇంటికి పోవడం ఖాయమని ఉద్ఘాటించారు. దోచుకోవాల్సిందంతా దోచుకుని, దాచుకున్నాక జగన్ చేతులెత్తేశాడు. మే 13న జరగబోయేది కురుక్షేత్ర యుద్ధం. ఆయుద్ధంలో కౌరవ వధ జరుగుతుంది, ఎన్నికల్లో విజయదుందుభి మోగించి కౌరవసభను గౌరవ సభగా మారుస్తాం. జగన్‌రెడ్డి నేరాలు చేయడంలో పీహెచ్‌డీ చేశాడు. బాబాయిని ఎవరు చంపారు.. దీనికి సమాధానం జగన్ వద్ద ఉందా? నేను ప్రశ్నిస్తే కక్షగట్టి తప్పుడు కేసుపెట్టి నన్ను జైలులో పెట్టారు. నాపై ఇప్పటి వరకు ఎటువంటి కేసులు లేవు. గతంలో బాబ్లీ ప్రాజెక్టుపై ధర్నా చేస్తే మహారాష్ట్ర వారు పెట్టారు. ఇప్పుడు నాపై ఎన్ని కేసులున్నాయో నాకే తెలియదు. పిచ్చోడి చేతిలో రాయి ఎప్పుడు ఎవరిపైన పడుతుందో తెలియదు. జగన్‌కు కనపడని గులకరాయి దెబ్బతగిలిందట. గులకరాయి డ్రామాలు మనమంతా చూశాం. జగన్, ఆయన చెల్లెలు మధ్య కుటుంబ ఆస్తుల గొడవలు మనపై రుద్దుతున్నారు. జగన్‌చెల్లి పసుపు చీరలు కట్టుకుంటే వారు తెలుగుదేశంపార్టీ అంటున్నాడు. ఇదేం దరిద్రం జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు.

### చిల్లరగాళ్లను ఇంటికి పంపించాలి

ప్రజాసేవ కోసం వేమిరెడ్డి దంపతులు రాజకీయాల్లోకి వచ్చారు. డబ్బులు సంపదించుకోవడానికి రాలేదు. కోవూరు నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రసన్నకుమార్‌రెడ్డి నియోజకవర్గానికే చీడలా తయారయ్యాడు. రాజకీయం అంటే దోపిడీ అన్నది ప్రసన్నకుమార్‌రెడ్డి సిద్ధాంతం. సమాజాన్ని బాగుచేయాలనేది వేమిరెడ్డి కుటుంబ సిద్ధాంతం. ఆడబిడ్డనే గౌరవం కూడా లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలి. వైసీపీ నేతలు విలువలకు పాతరేశారు. పేటీఎం బ్యాచ్ కుక్కలు మాదిరి మొరుగుతున్నారు. కుక్కలు మొరిగితే ఏనుగు భయపడదు. చిల్లరగాళ్లను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందని చంద్రబాబు అన్నారు.

### రూ.10 ఇచ్చి వంద కొట్టేస్తున్న గజదొంగ జగన్

పెన్నానది పక్కనే ఉన్నా ఇసుక దొరకని దుస్థితి కోవూరు ప్రజలది. టీడీపీ హయాంలో ట్రాక్టర్ ఇసుక వెయ్యి కాగా, ఇప్పుడు రూ.5 వేలు. పనుల్లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోయారు. భారతి సిమెంటు కోసం సిమెంటు రేట్లు కూడా పెంచేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక భారతి సిమెంట్స్, సాక్షికి లాభాలే లాభాలు. టీడీపీ హయాంలో క్వార్టర్ మద్యం ధర రూ.60ఉంటే,నేడు రూ.200అయింది. ఆ మద్యం తాగితే ఆరోగ్యం దెబ్బతిని ప్రాణాలు పోవడం ఖాయం. ఊరిలో టీకొట్లలో కూడా ఆన్‌లైన్ పేమెంట్లు తీసుకుంటుంటే మద్యం షాపుల్లో నగదు చెల్లింపులు మాత్రమే అనుమతిస్తున్నారు.ఎందుకంటే దోచుకునేందుకు వీలుగా ఉంటుందనే. టీడీపీ హయాంలో ఏనాడు కరెంటు

- సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో వెలవెల
- చెల్లి పసుపుచీర కట్టడం తప్పేనా... ఇదేం దరిద్రం?
- నేరాలు చేయడంలో జగన్ రెడ్డి పీహెచ్‌డీ చేశాడు
- చిల్లరగాళ్లను ఇంటికి పంపించాలి
- అమరావతి పూర్తిచేస్తే అప్పు చేయాల్సిన పనిలేదు
- ఆడబిడ్డలకు అవకాశాలిచ్చింది టిడిపినే
- కోవూరు ప్రజాగళం సభలో చంద్రబాబు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



ఛార్జీలు పెరగలేదు. జగన్ పాలనలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని చంద్రబాబు అన్నారు.

### బటన్ నొక్కడానికి ముఖ్యమంత్రే కావాలా?

కేవలం బటన్ నొక్కడానికి ముఖ్యమంత్రే కావాలా? 10రూపాయలు ఇచ్చి వెయ్యి నొక్కేసిన గజదొంగ జగన్. కలెక్టరేట్లు, ఆసుపత్రులు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చాడు. రూ.14లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముంచిన దుర్మార్గుడు జగన్. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి వచ్చే ఆదాయ మార్గాలన్నీ మూసేశాడు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సోమశిల సామర్థ్యాన్ని 34టీఎంసీల నుంచి 78 టీఎంసీలకు పెంచారు. తెలుగుగంగ నీళ్లను నెల్లూరుకు తీసుకొచ్చిన దార్శనికుడు ఎన్టీఆర్.ఐదేళ్లలో జగన్ ఒక్క పిల్లకాలువ అయినా తవ్వారా? కనీసం ముఠికి కాలువలో పూడికలు తీశారాఅని చంద్రబాబు దుయ్యబట్టారు.

### అమరావతి పూర్తిచేస్తే అప్పు చేయాల్సిన పనిలేదు

నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీరు ఇచ్చి అనంతపురానికి కియా మోటార్ ను తీసుకొచ్చా. నేడు కియా నుంచి 12 లక్షల కార్లు ఉత్పత్తి అయి కరువుసీమలో కార్ల పంట పండుతోంది. జగన్ పాలనలో కొత్తగా పరిశ్రమలు రాకపోగా, ఉన్నవాటిని తరిమేసి అభివృద్ధిని నిలిపేసిన దుర్మార్గుడు జగన్.నేను రైతులను ఒప్పించి 35వేల ఎకరాలు సేకరించి, హైదరాబాద్‌కు దీటుగా రాజధాని నిర్మించాలని ప్రయత్నించా. అమరావతి పూర్తై ఉంటే అక్కడ 10 వేల ఎకరాలు ప్రభుత్వానికి మిగిలేది. ఇవన్నీ నాశనం చేసిన జగన్ నేడు చేతులు ఎత్తేశాడు. ఎన్నికల కంటే ముందే ఓడిపోయి పారిపోతున్న ముఖ్యమంత్రి జగన్ ఒక్కడేని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

### హైదరాబాద్‌లా అభివృద్ధి చేస్తా!

మూడు పార్టీలు కలిసింది మా కోసం కాదు. రాష్ట్రం కోసమే సీట్ల విషయంలో తగ్గి మరీ మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి. నాకు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా అనుభవం ఉంది. రాబోయే ఐదేళ్లు కష్టపడతా. అమరావతిని హైదరాబాద్‌లా అభివృద్ధి చేసి చూపిస్తా. 1995లో మూడు నెలలు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉమ్మడిరాష్ట్ర బాధ్యతలు తీసుకున్న నేను సంపద సృష్టించా. జీతాలు ఇవ్వడమే కాకుండా 2004లో మిగులు బడ్జెట్ రాష్ట్రంగా తీర్చిదిద్దానని చంద్రబాబు చెప్పారు.

### వైసీపీని భూస్థాపితం చేయాలి

వైసీపీని భూస్థాపితం చేస్తామని కోవూరు ప్రజలు సంకల్పం తీసుకోవాలి. ఐదేళ్ల విధ్వంసక పాలనలో యువకులకు ఉద్యోగాలు రాలేదు. మేం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ, గ్రూప్ 1, 2 నోటిఫికేషన్లపై మొదటి సంతకం చేస్తాం. ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. బుచ్చిరెడ్డిపాళెంలో హైటెక్ సెంటర్ తరహా భవన నిర్మాణం చేపట్టి, ప్రపంచంలోని మేటి కంపెనీల్లో యువత ఇక్కడ నుంచే పని చేసుకునేలా చేస్తామని చంద్రబాబు చెప్పారు.

### ఉద్యోగులను బానిసల్లా చూస్తున్న జగన్

రాజకీయ స్వార్థం కోసం ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న జగన్ రెడ్డికి ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలి. అంగన్ వాడీలకు కూడా జగన్ అన్యాయం చేశారు. మేం అధికారంలో ఉన్న ఐదేళ్లలో వారి వేతనాలను రూ.6,300పెంచాం. మళ్లీ అంగన్ వాడీలకు న్యాయం చేసే బాధ్యత నాది. హోం గార్డులు కూడా ఎంతో ఇబ్బందులు పడుతున్నారు.వారికి రూ.9,000 జీతాన్ని రూ.18వేలు చేశాం. జగన్‌రెడ్డి రూపాయి పెంచలేదు. వారికీ న్యాయం చేస్తాం. టీచర్లకు, ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ న్యాయం చేస్తా. టీడీపీ హయాంలో 11డీఎస్సీలు ఇచ్చాం. నేను 8 డీఎస్సీలు ఇచ్చాను. జగన్‌రెడ్డి ఒక్క డీఎస్సీ ఇవ్వలేదు. చిన్నపిల్లలను విద్యకుదూరంచేసి స్కూళ్లను విలీనం చేసిన దుర్మార్గుడు జగన్ అని చంద్రబాబు దుయ్యబట్టారు.

### ఆడబిడ్డలకు అవకాశాలిచ్చింది టీడీపీనే

ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టిల్లు, ఆస్తిలో సమాన హక్కు కల్పించిన పార్టీ తెలుగుదేశం. ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మగవారితో సమానంగా అవకాశాలు కల్పించాం. సూపర్ సిక్స్‌తో మహాశక్తి కింద ఆడబిడ్డ నిధితో ఏడాదికి రూ.18వేలు ఇస్తాం. 18ఏళ్లు పూర్తయి ఫించన్ వచ్చే వరకు ఆడబిడ్డ నిధి ఇస్తాం. తల్లికి వందనం కింద పాఠశాలకు వెళ్లే పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికీ ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ఎవరైనా అడిగితే..మా చంద్రన్నే డ్రైవర్ అని చెప్పండి. ఆడబిడ్డలను లక్షాధికారులను చేస్తాం. వారిని అగ్రస్థానంలో నిలబెడుతాం. నాకు ఆడబిడ్డలు లేరు...మీరే నా ఆడబిడ్డలని చంద్రబాబు అన్నారు.

### పింఛన్లు మొదలెట్టింది టీడీపీనే

ఫించన్లు ప్రారంభించిన ఘనత టీడీపీది. తొలిసారిగా ఎన్టీఆర్ రూ.35 ఫించన్ ఇస్తే, నేను దాన్ని రూ.75 చేశాను. మరలా 2014లో రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలు చేసిన పార్టీ తెలుగుదేశం. నేను 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే ఒకేసారి రూ.3వేలు పింఛన్ ఇచ్చేవాడిని.అలాంటిది పింఛన్ వెయ్యి రూపాయిలు పెంచడానికి జగన్‌రెడ్డికి ఐదేళ్లుపట్టింది. నేడు కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఏప్రిల్ నెల నుంచే రూ.4 వేలు పింఛన్ ఇస్తాం. వికలాంగులకు రూ.6 వేలు ఇస్తాం. జగన్‌రెడ్డికి విధ్వంసమే తెలుసు.. నిర్మించడం చేతకా దని చంద్రబాబు విమర్శించారు.

### ఇంటివద్దనే పింఛన్లు ఇవ్వాలి

మే ఒకటవ తారీఖు వస్తున్నా ప్రభుత్వం ఫించన్ల పంపిణీకి సిద్ధం కాలేదు. గత నెలలో పింఛన్లు ఇంటి వద్దనే ఇవ్వాలని చెబితే ఇవ్వకుండా 33మంది వృద్ధులను చంపేశారు. ఇవన్నీ ప్రభుత్వ హత్యలే. నేను వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు. వైకాపా కోసం పని చేసే వాలంటీర్లనే మేం వద్దన్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు రూ.10 వేలు గౌరవవేతనం ఇస్తాం. మే 1వ తారీఖున మరలా వృద్ధులను ఇబ్బంది పెట్టకుండావారికి పింఛన్లు ఇంటి వద్దనే ఇవ్వాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జగన్ రెడ్డి చెప్పినట్లు ఆడకుండా స్వతంత్రంగా వ్యవహరించాలి. రేపు ఎండల్లో వృద్ధులను తిప్పివారు చనిపోయేలా చేస్తే దానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిదే బాధ్యత.

### ప్రసన్న కుమార్‌రెడ్డి పర్సంటేజ్ ఎమ్మెల్యే

ఇక్కడి ఎమ్మెల్యే గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఈయన పేరు ప్రసన్న కాదు.. పర్సంటేజ్ ఎమ్మెల్యే.లేఅవుట్ వెయ్యాలంటే డబ్బులు ఇవ్వాలి. ఎకరాకు ఐదు లక్షలు ఇవ్వాలి.కనిగిరి రిజర్వాయర్‌లో గ్రావెల్ తవ్వేశాడు. రూ.1000 కోట్ల షుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని కొట్టేయాలని చూశాడు.

టీడీపీ, జనసేన పార్టీలు ఈ స్థలాన్ని కాపాడాయి. ఇఫ్కో ఎరువుల కర్మాగారానికి చెందిన 4వేలు ఎకరాల భూమి.షుగర్ ఫ్యాక్టరీ స్థలాల్లో పిల్లల భవిష్యత్తుకోసం ఇండస్ట్రీలు తీసుకొస్తాం. ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో భూకబ్జాలు, హత్యలు, నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయి. ఇక్కడి బుల్లెట్టు (అనిల్ కుమార్ యాదవ్) నరసరావుపేటకు వెళ్లింది. అక్కడ నుంచి ఓడిపోయి చెన్నైకి పోతుంది. కనిగిరి రిజర్వాయర్ పూడిక తీస్తాం. జొన్నవాడ మల్లిఖార్జున స్వామి ఆలయం అభివృద్ధి చేస్తాం. ముదివర్తిపాళెం కాజ్ వే నిర్మిస్తాం. నెల్లూరులో షాదీ మందిరం నిర్మిస్తాం. వేమిరెడ్డి దంపతులు గెలిస్తే.. నెల్లూరులో అభివృద్ధి వేగవంతం అవుతుంది. దినేష్ రెడ్డిని ఆదుకునే బాధ్యత తనదని చంద్రబాబు స్పష్టం చేశారు.

### సీబీఎన్ అంటేనే బ్రాండ్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. కూటమి గెలదం ఖాయం. అందుకే జగన్ రెడ్డి ముందుగానే అస్త్ర సన్యాసం చేసేశాడు. సీబీఎన్ అంటే ప్రపంచంలోనే అభివృద్ధి, కొత్తకొత్త ఆలోచనలు, నూతన ఒరవడులే గుర్తొస్తాయి. నన్ను అరెస్టు చేసి జైల్లో పెడితే 80 దేశాల్లోని తెలుగువారు నిరసనలు తెలియజేశారు. అది నా బ్రాండు. నేను చేసింది వారి మనస్సుల్లో ఉంది. మత్స్యకారులను ఆదుకుంటాం. బీసీల కోసం రూ.1.50 లక్షల కోట్లు కేటాయించి వారిని అభివృద్ధి చేస్తాం.

బీసీ డిక్లరేషన్‌తో బీసీలను అన్ని విధాల ఆదుకుంటాం. ఫిషింగ్ హార్బర్‌లు పూర్తిచేస్తాం. ఆక్వా రైతులకు కరెంటును రూ.1.50 పైసలుకే ఇస్తాం. బుచ్చిరెడ్డిపాళెంలో డిగ్రీ కాలేజీ తీసుకొస్తాం. కోవూరులో ప్రశాంతి రెడ్డిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించండి. కూటమి గెలుపుకోసం మూడు పార్టీ కార్యకర్తలందరూ కష్టపడి పనిచేయాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

చైతన్యరథం

# పనిచేయాలనే తపన, పట్టుదలతో వచ్చా!





- పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం
- హక్కులపై అడిగితే దళితులను చంపేస్తున్న జగన్!
- మంగళగిరిలో స్వర్ణకార భవన్ ఏర్పాటు చేస్తాం
- రచ్చబండ సభల్లో యువనేత లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): 2019 ఎన్నికల్లో ఓడి పోయినపుడు ఒక రోజు బాధపడ్డా, 2వ రోజు నుంచి ప్రజలకి సేవ చెయ్యడం ప్రారంభించాను, మంగళగిరి ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా, దేశంలో ఎక్కడా లేనివిధంగా సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నానని యువ నేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి, మంగళగిరి షరాఫ్ బజార్, ఇందిరానగర్‌ల్లో శనివారం నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. పెదవడ్లపూడి ప్రజలు యువనేతపై పూలవర్షం కురిపిస్తూ బ్యాండుమేళాలతో గ్రామంలోకి ఘనంగా స్వాగతించారు. తొలుత గ్రామంలోని పునీత మిఖాయేలువారి పుణ్యక్షేత్రమైన చర్చిని లోకేష్ సందర్శించగా, పాస్టర్ నల్లపాటి శౌరి ప్రార్థన చేసి ఆశీర్వదించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి లోకేష్ పూలమాల వేశారు. తరువాత జరిగిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... 25 సంవత్సరాలుగా మంగళగిరిలో రెండు కుటుంబాలకు అవకాశమిచ్చారు, వారు నేను చేసిన సంక్షేమంలో పదోవంతైనా చేశారా అని ప్రశ్నించారు. అందరూ గుండెలపై చేయివేసుకొని ఆలోచించాలి. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే ఏనాడైనా గ్రామంలోకి వచ్చి సమస్యలు తెలుసుకున్నారా? పని చేయాలనే తపన, పట్టుదల నాలో ఉంది. పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక చెప్పిన పనులన్నీ చేసి ఇక్కడి ప్రజలతో శభాష్ అన్పించుకుంటా. కోవిడ్ తర్వాత పాదయాత్ర చేసి ఈ ప్రాంతంలో సమస్యలు తెలుసుకున్నా అధికారంలోకి వచ్చాక ఇక్కడ దీర్ఘకాలంగా నివసిస్తున్న పేదల భూములకు శాశ్వత భూహక్కు కల్పించే బాధ్యత నాది. ఇక్కడ మురుగునీటి సమస్య అధికంగా ఉంది. భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసి దోమలబెడద నివారిస్తా. పొలాలకు వెళ్లే డొంకరోడ్లు వేయాల్సి ఉంది. దళితులకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తాం. భూమి కొనుగోలు చేసి శ్మశానానికి స్థలం కేటాయిస్తాం.పనిచేయడానికే మంగళగిరి వచ్చా. నియోజకవర్గ రూపురేఖలు మార్చే బాధ్యత నాది. మీరు నా చుట్టూ తిరగడం కాదు, నేనే మీ చుట్టూ తిరిగి సమస్యలు పరిష్కరిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

## దళితులంటే జగన్‌కు చిన్నచూపు

ముఖ్యమంత్రి జగన్‌కు దళితులంటే చిన్నచూపు. గత అయిదేళ్లుగా హక్కుల గురించి పోరాడిన దళితులను చంపేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వం దళితుల కోసం 27 సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ వచ్చాక వాటన్నింటినీ రద్దుచేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ పాలనలో దళితులపై దాడులు పెరిగాయి. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు కిరాతకంగా హత్యచేసి డోర్ డెలివరీ చేశాడు. అటువంటి వ్యక్తిని జగన్ పక్కన కూర్చొబెట్టుకోవడం దేనికి సంకేతం? ముస్లింలను కూడా జగన్ ప్రభుత్వం వేధింపులకు గురిచేసింది. గతంలో టీడీపీ హయాంలో రంజాన్ తోఫా, మసీదులకు రంగులు వేసేందుకు నిధులు, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు అందిస్తే... జగన్ వాటన్నింటినీ రద్దు చేశారు. ఇస్లాంలో హత్యలు, ఆత్మహత్యలు మహా పాపం. జగన్ సర్కారు వేధింపులు తాళలేక నంద్యాలలో అబ్దుల్‌సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. పలమనేరులో మిస్బా అనే విద్యార్థిని ఆత్మహత్య చేసు కుంది. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను నర్సరావుపేటలో దారుణంగా నరికి చంపారు. సీఏఏపై టీడీపీపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు పార్లమెంటులో ఆ బిల్లుకు అనుకూలంగా గంపగుత్తగా ఓట్లేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు, మైనారిటీలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

## యువనేత దృష్టికి పెదవడ్లపూడి సమస్యలు

పెదవడ్లపూడి ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో నంబూరు కాల్వకట్ట వద్ద దీర్ఘకాలంగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నాం, పాములు, ఇతర విషపురుగుల మధ్య భయంతో జీవిస్తున్నాం. పక్కాఇళ్లు నిర్మించాలి. కొత్తపాలెంలో మసీదు నిర్మాణం చేపట్టాలి. 20ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. పడిపోయిన ఇళ్లస్థానంలో కొత్త ఇళ్లు కట్టించి ఇవ్వాలి. 5,6 వార్డుల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నాం. వాటర్ ట్యాంకు ఉన్నా ఎటువంటి ప్రయోజనం లేదు. నీళ్లు కొనుక్కొని తాగాల్సి వస్తోంది. కృష్ణాజలాలను వడ్లమూడికి అందించండి. క్రైస్తవులకు ఫంక్షన్ హాలులేదు. ఏదైనా శుభకార్యం చేసుకోవాలంటే 60వేల నుంచి లక్షరూపాయలు వెచ్చించి ప్రైవేటు ఫంక్షన్ హాళ్లలో చేసుకోవాల్సి వస్తోంది. 4వ వార్డులో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. యువనేత నారా లోకేష్ స్పందిస్తూ... నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్లులేని 20వేలమంది పేదలకు ఇళ్లునిర్మించి తాళాలు అందజేసే బాధ్యత తనదన్నారు. కృష్ణానది నుంచి పైప్‌లైన్ వేసి ఇంటింటికీ తాగునీటి కుళాయిల ద్వారా నీరందిస్తాం. క్రైస్తవులకు ఫంక్షన్ హాలు నిర్మిస్తాం. వందరోజుల్లో 4వ వార్డులో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తామని లోకేష్ చెప్పారు.

## స్వర్ణకార భవన్, కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం

స్వర్ణకారులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్, మంగళగిరిలో స్వర్ణకార భవన్ ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. షరాఫ్ బజార్‌లో జరిగిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. వీరిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. మంగళగిరిలో స్వర్ణకారులను పోలీసులు వేధిస్తున్నారు. నాకు ఓట్లు వేశారనే నెపంతో షాపులపై దాడులు చేయించారు. ఎక్కడో దొంగతనం జరిగితే ఇక్కడివారిపై నెపం మోపారు. జీఎస్టీ అధికారులతో దాడులు చేయించారు. నీతి, నిజాయితీతో వ్యాపారం చేసే స్వర్ణకారులపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడటం దారుణం. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇటువంటి వేధింపులకు అడ్డుకట్ట వేస్తాం. స్వర్ణకారులకు గుర్తింపు కార్డులిస్తాం. మంగళగిరిలో గోల్డ్ సెజ్ ఏర్పాటు చేసి ల్యాబ్ డైమండ్, ఆధునిక ఆభరణాల తయారీపై శిక్షణ ఇస్తాం. దక్షిణ భారతదేశంలో మంగళగిరిని గోల్డ్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు.

షరాఫ్ బజార్ రచ్చబండ సభలో యువనేత లోకేష్ ఎదుట స్థానికులు సమస్యలను విన్నవించారు. షరాఫ్ బజార్ ప్రాంతంలో ఇరుకురోడ్లు, డ్రైనేజి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. ఇళ్లులేక అద్దెఇళ్లలో ఉంటూ ఇబ్బంది పడుతున్నాం. చేనేత సహకార సంఘాల్లో పనిచేసే కార్మికులు మరణిస్తే ఆప్కో ఇస్తున్న రూ.15 వేలు సాయం బయటి చేనేతలకు కూడా ఇవ్వాలి. చేనేతల ఆత్మహత్యలను నివారించాలి. స్వర్ణకారులు దొంగబంగారం కొన్నారంటూ పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయి. స్వర్ణకారులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించాలి. స్వర్ణకార భవన్ ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై నారా లోకేష్ స్పందిస్తూ... ఇళ్లులేని వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. రాజకీయ పునరావాస కేంద్రంగా మారిన ఆప్కోను ప్రక్షాళన చేస్తాం. స్వర్ణకారులపై వేధింపులు అరికడతామని హామీ ఇచ్చారు.









# బ్యాండేజ్ తీశాక బయల్పడిన జగన్నాటకం

## చెల్లెలు పసుపుచీర కట్టుకున్నా నేరమేనా? మంగళగిరి రచ్చబండ సభలో యువనేత లోకేష్

మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి తనకు తగిలిన గులకరాయి గాయంపై బ్యాండేజ్ తీసేస్తే ఎలాంటి మచ్చాలేదు, దీంతో ఆయన నాటకం ప్రజలకు అర్థమైందని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పట్టణం ఇందిరానగర్ లో శనివారం నిర్వహించిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ.. జగన్ పై పడిన స్పెషల్ గులకరాయి... జగన్‌కు తగిలి అటు నుంచి తొలుత వెల్లంపల్లి కుడికన్ను, ఆపై ఎడమ కన్నుకు తగిలిందట అని ఎద్దేవా చేశారు. 2019లో కోడికత్తి శ్రీనుకు వైసీపీ నాయకులే డబ్బులిచ్చి పొడవమన్నారు. అతను ఐదేళ్ల పాటు జైలులో ఉన్నాడు. అప్పుడు బాబాయి శవం లేచింది. ఇప్పుడు గులకరాయితో దాడి చేయించుకున్నారు. ఎవరి శవం లేస్తుందో? జగన్‌కు శవ రాజకీయాలంటే ఇష్టం. 2014లో తండ్రి శవంతో రాజకీయం చేశాడు. 2019లో సొంత బాబాయిని చంపి, ఆ నెపం చంద్రబాబునాయుడు గారిపై నెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందారు. ఇప్పుడు 1వ తేదీనే పింఛన్ ఇవ్వకుండా 32 మంది వృద్ధుల చావులకు కారణమై శవ రాజకీయం చేస్తున్నారు. సొంత చెల్లెలు షర్మిల పసుపు



చీర ధరిస్తే టీడీపీ అంటున్నారు. తల్లి, భార్య కూడా పసుపు చీర కట్టుకున్నారు కదా, వారిని ఏమంటాడో? సొంత తల్లి, చెల్లికే న్యాయం చేయనివారు ప్రజలకేం న్యాయం చేస్తారని లోకేష్ ప్రశ్నించారు.

### యువనేత దృష్టికి ఇందిరానగర్ సమస్యలు

ఇందిరానగర్ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్లులేని వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. రోడ్లు నిర్మించాలి. నియోజకవర్గంలో ఉన్న స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. తాగునీరు అందించాలి, వీధి లైట్లు ఏర్పాటు చేయాలి. మంగళగిరిలో ఐటీ పరిశ్రమలు తీసుకురావాలి. చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

యువనేత లోకేష్ స్పందిస్తూ.. ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. స్టేడియం పనులు పూర్తిచేసి మౌలిక వసతులు కల్పిస్తాం. భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. వీధి లైట్లు ఏర్పాటు చేయిస్తాం. పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంగళగిరి ప్రజలను నా సొంతం చేసుకుని 29 అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. ప్రజలకు సేవ చేయాలని అహర్నిశలు కష్టపడ్డా. భారీ మెజార్టీతో గెలిపిస్తే సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా మంగళగిరిని మారుస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.











చైతన్యరథం

## మద్య నిషేధం చేయకుండా

# ఓట్లెలా అడుగుతావు?

### జగన్‌రెడ్డిని నిలదీసిన చంద్రబాబు

- జగన్ గట్టిగా అరిచి చెప్పిన ఏ హామీ కూడా అమలు చేయలేదని విమర్శ
- మరో మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యాడని విసుర్లు




అమరావతి(చైతన్యరథం): మద్య నిషేధం చేయకుండా ఓట్లెలా అడుగుతావంటూ సీఎం జగన్‌రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు నిలదీశారు. మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీత అన్నావు... వాటిల్లో ఏ ఒక్కదాని మీదా నీకు గౌరవం లేదు. ఉంటే 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టు మద్యనిషేధం చేసి ఉండేవాడివి. మద్యపాన నిషేధం చేశాకే మరోసారి ఓట్లు అడుగుతా అని 2019 ఎన్నికల ముందు చెప్పిన నువ్వు... ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని 2024 మేనిఫెస్టోని విడుదల చేసి, ఓట్లు అడుగుతున్నావని చంద్రబాబు ప్రశ్నించారు.

సీఎం జగన్ శనివారం వైసీపీ మేనిఫెస్టో విడుదల చేసి, మేనిఫెస్టో తమకు పవిత్ర గ్రంథం అని అభివర్ణించటంపై చంద్రబాబు వ్యంగ్యం ప్రదర్శించారు. పూర్తిగా 100శాతం సన్నబియ్యం ఇస్తామని, అధికారంలోకి వచ్చిన వారం లోపు సీపీఎస్ రద్దుచేస్తామని, అందరికీ 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని, 25ఎంపీ స్థానాల్లో గెలిపిస్తే ప్రత్యేకహోదా ఎలా రాకుండా పోతుందో చూస్తామని గతంలో జగన్ చేసిన హామీల వీడియో క్లిప్పింగ్స్‌ను చంద్రబాబు సోషల్ మీడియాలో పంచుకున్నారు. గత ఎన్నికల ముందు ఏపీ ప్రజలకు జగన్ ఇచ్చిన 730 హామీల్లో ఇవి కొన్ని అని వెల్లడించారు. గట్టిగా అరిచి మరీ చెప్పిన ఈ హామీల్లో ఒక్కటి కూడా జగన్ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఆ మాటకొస్తే జగన్ 85శాతం హామీలను నెరవేర్చలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. తాజాగా ఇంకో మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేయడానికి వచ్చాడని విమర్శించారు. "మళ్లీ ఇంకోసారి మోసపోవడానికి మీరు సిద్ధమా? అని అడుగుతాడు. నిన్ను ఇంటికి పంపడానికి సిద్ధం అని మీరు కూడా గట్టిగా చెప్పండని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.

### నెల్లూరులో నేడు ముస్లింలతో

## చంద్రబాబు ముఖాముఖి

### మంత్రాలయం, కోడుమూరులో ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు ఆదివారం ఉదయం నెల్లూరులో ముస్లింలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం కర్నూలు జిల్లా మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. శనివారం రాత్రి బుచ్చిరెడ్డిపాలెంలో బస చేసిన చంద్రబాబు ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి నెల్లూరు చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నెల్లూరు సిటీ నియోజకవర్గం, కోటమిట్టలోని షాదీ మంజిల్ ఫంక్షన్ హాలులో ముస్లింలతో ముఖాముఖిలో పాల్గొంటారు. తరువాత హెలికాప్టర్‌లో బయలుదేరి కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం చేరుకుంటారు. సాయంత్రం 4 గంటల నుంచి 5.30 వరకు కౌతాళం బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొని,హెలికాప్టర్‌లో కోడుమూరు నియోజకవర్గం గూడూరు చేరుకుంటారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు గూడూరు బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రజాగళం సభలో పాల్గొని రాత్రికి గూడూరులోనే బస చేస్తారు.

# జగన్‌కు ఓటడిగే అర్హత లేదు

## కాకినాడ రూరల్ ప్రచారసభలో పవన్ కళ్యాణ్



కాకినాడ: సీఎం జగన్‌కు ఓటు అడిగే హక్కు లేదు.. రాష్ట్రంలో అన్ని వర్గాలను జగన్ మోసం చేశారని జనసేనాని పవన్‌కళ్యాణ్ మండిపడ్డారు. కాకినాడ రూరల్‌లో శనివారం జరిగిన వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ మద్య పాన నిషేధం అని చెప్పి ద్రోహం చేశారన్నారు. చివరికి జగన్ సారా వ్యాపారిలా మారారు. జే బ్రాండ్ మద్యంతో వేలకోట్ల రూపాయలు దోచుకున్నారు. జగన్ కాపులకు రిజర్వేషన్లు ఇవ్వలేదు. ఈబీసీ రిజర్వేషన్లను తీసేశాడు. మిగిలిన కులాలకు కూడా జగన్ అన్యాయం చేశాడు. వైసీపీ నేతలు ప్రమాదకర పాలసీలు తీసుకొస్తున్నారని పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

రాష్ట్రంలో 30వేల మంది మహిళలు అదృశ్యమైనా సీఎం జగన్ ఒక్క సారి కూడా స్పందించలేదన్నారు. 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైతే ముఖ్యమంత్రి ఈరోజు వరకు ఒక ప్రకటన చేయలేదు. ఇలాంటి దారుణాలు చూసినప్పుడు బాధేస్తోంది. కాకినాడ తీర ప్రాంతంలో ప్రతిసారి పడవలు దగ్ధమవుతున్నాయి. కస్టమ్స్ అధికారులు తనిఖీ చేసి బోటులో గంజాయి ఉందని గుర్తిస్తే చాలు.. స్మగ్లర్లు దాన్ని తగలబెట్టేసి వెళ్లిపోతున్నారు. 16, 17 ఏళ్ల యువత కూడా గంజాయికి బానిసలవుతున్నారు. వైకాపా అరాచకాలకు అడ్డుకట్ట వేస్తేనే సమాజం బాగుపడుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా గంజాయి దొరుకుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి విక్రయించే వాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తాం. కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు ద్వారంపూడికి, కన్నబాబుకు నరకం అంటేఏంటో చూపిస్తాం. వారి అంతు తేల్చేందుకే తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నానన్నారు. ప్రజల కోసం బతకాలి అనే ఒక స్ఫూర్తి తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చిందని, కానీ తమ వద్ద డొక్కు స్కూటర్‌పై తిరిగే కన్నబాబు ఇవాళ పెద్ద నాయకుడు అయిపోయాడని మండిపడ్డారు. చిరంజీవి పడేసిన భిక్షతో ఇవాళ వైసీపీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కన్నబాబును ఒకటే అడుగుతున్నా... సిగ్గుందా కన్నబాబూ నీకు? ఏం బతుకు నీది? చిరంజీవిని ఆ నీచుడు జగన్ అవమానిస్తుంటే సిగ్గుగా అనిపించలేదా నీకు? ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి మూలకారణం కన్నబాబేనని పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. జగన్‌ను గద్దె దించే వరకు యువత పోరాడాలి. ఐదేళ్లలో రూ.70కోట్లు పన్ను కట్టానంటే ఎంత సంపాదించగలనో అర్థం చేసుకోండి. ఇంత డబ్బు సంపాదించి కూడా నేను ఎందుకు రోడ్లపై తిరుగుతున్నానంటే ఈ నేలకోసం కష్టపడే కొంత మంది వ్యక్తుల సమూహం కావాలి.

# ఓటుకు వెలకట్టొద్దు, అదే మన ఆయుధం




- ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందాం
- స్వర్ణాంధ్ర సాకార యాత్ర సభల్లో బాలకృష్ణ పిలుపు

గూడూరు: ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నిటినీ సీఎం జగన్ నిర్వీర్యం చేశారని టీడీపీ అగ్రనాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధాన్ని మన రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగించి, ఎన్డీఏ కూటమికి ఘనంగా గెలిపించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. తిరుపతి జిల్లా గూడూరు, వెంకటగిరిలో శనివారం జరిగిన 'స్వర్ణాంధ్ర సాకార యాత్ర'లో బాలకృష్ణ పాల్గొన్నారు. బాలకృష్ణ సభలకు టీడీపీ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. బాలకృష్ణ ప్రసంగానికి అభిమానులు, కార్యకర్తలు ఈలలతో, కేకలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని 25ఏళ్లు వెనక్కి నెట్టాడని దుయ్యబట్టారు. స్వర్ణయుగం కావాలా.. రాతి యుగం కావాలా? అంటూ ప్రశ్నించారు. ఈ ఎన్నికల రణరంగంలో అందరం కలిసి పోరాటం చేయాలి.. జగన్ మోహన్ రెడ్డిని ఓడించాలి అని పిలుపునిచ్చారు. పార్టీ కోసం ప్రాణాలు సైతం ఇచ్చే కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు నిరంతరం శ్రమించి, వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చారన్నారు. కానీ, ఈ రోజు వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి, సిద్ధం అంటూ హోర్డింగ్‌లతో రాష్ట్రాన్ని నింపేశారని విమర్శించారు. అభివృద్ధి అంటే హోర్డింగ్‌లు పెట్టుకోవడమా అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాలేదు. ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయని బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ అధికారంలోకి వచ్చాక వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేశాడు. నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. ఆస్తిమీద పన్ను, చెత్తమీద పన్ను వేశాడు. వీటిపై టీడీపీ నేతలు ప్రశ్నిస్తే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాడు. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ అని మాట్లాడుతున్న జగన్ వారి అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదు. పైగా వారి కోసం టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. జగన్ పాలనలో బడుగు, బలహీనవర్గాలపై పెచ్చుమీరిన దాడులకు ఆయన ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేశాడని బాలకృష్ణ మండిపడ్డారు.

2047 విజన్‌తో చంద్రబాబు మీ ముందుకు వచ్చారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తాం. టీడీపీ అధికారంలోకి వస్తే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఏ2 విజయసాయిరెడ్డి విశాఖలో తవ్వి తవ్వి నెల్లూరుకు వచ్చి పడ్డాడని విమర్శించారు. ఇక్కడ కూటమిని ఎదిరించే శక్తి ఎవరికీ లేదని తెలిపారు. వెలుగు కావాలా చీకటి కావాలా అనేది మీరు ఆలోచించుకోండి మన రాష్ట్ర భవిష్యత్‌ను మనమే నిర్ణయించుకోవాలని తెలిపారు. ఓటుకు వెలకట్టవద్దు, కుదవపెట్టవద్దు. స్వప్రయోజనానికి దుర్వినియోగం చేయవద్దు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందామని బాలకృష్ణ పిలుపునిచ్చారు.

# నిస్సహాయస్థితిలో జగన్!

## వైసీపీ మ్యానిఫెస్టో అదే చెబుతోంది..

సీఎం జగన్ విడుదల చేసిన వైసీపీ మ్యానిఫెస్టో -2024ని చూస్తే చప్పున గుర్తొచ్చేది ఒక్కటే -జగన్ హాజ్ రేన్ అవుటాఫ్ ఐడియాస్!. అంటే -వైసీపీని నిస్సత్తువ ఆవరించింది. నిస్సహాయత కమ్ముకొందని స్పష్టమవుతుంది. మ్యానిఫెస్టోలో -రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే ఆలోచనలు శూన్యం. ఆదాయాన్ని పెంచే దార్శనిక రీతులు పూజ్యం. పరిశ్రమలు వచ్చేలా కొత్త చర్యలూ లేవు. కొత్త సంక్షేమ పథకాలకు చోటూ లేదు. జన జీవన ప్రమాణాలు పెంచే ప్రక్రియలూ చెప్పలేకపోయారు. ఒక్క మాటలో చెప్పాలంటే -కోత్త ఆలోచనల శక్తి కోల్పోయినట్టు స్పష్టమవుతుంది. రెండు మూడు సంక్షేమ పథకాలకు కంటితుడుపు పెంపు తప్ప.. ఇతోధిక ఆర్థిక కేటాయింపులు అసాధ్యమేనన్న విషయాన్ని మ్యానిఫెస్టో సాక్షిగా జగన్ ఒప్పుకున్నట్టే.

### కొత్త ఆలోచనలు చెయ్యలేని దీనస్థితి

వ్యక్తికైనా వ్యవస్థకైనా -నిస్సత్తువ ఆవరించినపుడే కొత్త ఆలోచనలు స్థంభిస్తాయి. సాఫల్యం చేసే దారి కనిపించనపుడు ఆలోచనలు ముందుకు సాగవు. జగన్ మ్యానిఫెస్టోలో అలాంటి దుస్థితే కనిపిస్తోంది. చంద్రబాబుతో పోటీ పడటం కష్టమనే మానసిక అధైర్యానికి గురయ్యాడనిపించింది. నిజానికి -ఎన్నికల తరుణంలో చంద్రబాబు ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాల ముందు.. జగన్ సంక్షేమ పథకాలు తేలిపోయాయి. పాత పథకాల వరుస మార్పు తప్ప, కొత్త పథకాలేవీ జగన్ హామీ ఇవ్వలేకపోయాడు. చివరకు పింఛన్ల విషయంలోనూ -వైసీపీ సన్నాయి నొక్కులే. నెలకు రూ.250 చొప్పున చివరి రెండేళ్లు పెంచడం వినా.. చేయగలిగిందేమీ లేదంటూ చేతులెత్తేశాడు. ఇప్పటికే చంద్రబాబు ప్రకటించిన నెలకు రూ.4వేల పింఛనుతో పోల్చుకుంటే -జగన్ చూపించే సంక్షేమం ఏపాటి?

### సంపద సృష్టి మాటే లేని మ్యానిఫెస్టో

వైసీపీ మ్యానిఫెస్టోలో స్థూలంగా కనపడనిది ఏంటంటే -సంపదని ఏవిధంగా సృష్టిసామన్న రూట్ మ్యాప్. ఇచ్చిన హామీల మేరకు సంక్షేమం అమలు చేయాలంటే కొత్త పరిశ్రమలో, పన్నులో.. ఏదోక ఆదాయ మార్గాలు అభివృద్ధి చెందితేనే సాధ్యం. తెలుగుదేశం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. కాని -జగన్ మ్యానిఫెస్టోలో సంక్షేమం అమలుకు సంపద మార్గాలను ఎక్కడా ప్రస్తావించలేకపోయాడు. ఇక అప్పులు పుట్టవని, కేంద్రం ముడి బిగించేసిందని తెలిసి, గత ఐదేళ్లుగా చేపట్టిన చర్యలన్నీ నిష్ఫలమైన నేపథ్యంలో, ఇంతకంటే ఎక్కువ చేస్తానని చెబితే పరువు పోతుందని, చేయగలిగేదే చెప్తానన్న సాకును జగన్ తెరపైకి తెచ్చినట్టే కనిపిస్తోంది. కొత్తవి ప్రకటించకుండా, పాతవాటికి పాలిష్ పెట్టడం వెనుక కారణమిదే అయివుంటుందన్న చర్చ రాష్ట్రంలో వినిపిస్తోంది. మ్యానిఫెస్టో అంటే, వచ్చే ఐదేళ్లలో చేపట్టబోయే పనులు చెప్పాలి. గత ఐదేళ్లలో చేపట్టిన చర్యలను ఏకరువు పెట్టి, వీటినే కొనసాగిస్తామని చెప్పడం విడ్డూరమే. పాత స్కీములకే ఎక్స్‌పెయిరీ డేట్ మార్చి మ్యానిఫెస్టో రాసేసిన జగన్‌ది -ముమ్మాటికీ భావదారిద్ర్యమే. కనీసం ఒక కొత్త పథకం.. యువత జీవితాలకు కొత్త ఆశ, ఆదాయం పెంపునకు కొంగొత్త ఆలోచన.. ఏవీలేకుండా పాత మ్యానిఫెస్టోకు అక్కడొక అతుకు, ఇక్కడొక చినుగు చేసి ఇదే కొత్త మ్యానిఫెస్టో అంటూ ఇచ్చేసాడు.

### అమరావతిని ఇంకా ముంచేసే ఆలోచనే

కొత్త మ్యానిఫెస్టోలో పాత మూడు రాజధానుల పాట మళ్లీ ఎత్తుకోవడాన్ని చూస్తే.. రాజధాని అమరావతిని ఇంకా ముంచేసే ఆలోచనలోనే జగన్ ఉన్నట్టు అర్థం చేసుకోవచ్చు. హైకోర్టు మొదలుకొని సుప్రీం కోర్టు వరకూ మూడు రాజధానుల ఆలోచనను కొట్టిపారేశాయి. అయినా మూర్ఖత్వం మూర్తీభవించినట్టు మళ్లీ అదే పాట. ఇంతవరకు కర్నూలులో న్యాయ పాలనకు సంబంధించి ఒక ఎర్రఇటుకా వేయలేదు.జగన్‌కు తన ఆలోచనలు తప్పని తేలినామార్చుకునే యుక్తి లేదు. కొత్త ఆలోచన చేసే శక్తి అంతకంటే లేదు! ఇక-ప్రజల సౌకర్యాల గురించి సమగ్ర వ్యూహాన్ని మ్యానిఫెస్టోలో పొందుపర్చలేదు. ఆలోచనలు ఎంత అసమగ్రమంటే -ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ పెడతారట. అంతే కానీ, ఖచ్చితంగా ప్రతి ఇంటికి కుళాయి నీళ్లిస్తామంటూ తెలుగుదేశం లాగా హామీ ఇవ్వలేకపోయారు.

### రోడ్ల పరిస్థితి అంతే..

రోడ్ల మరమ్మతులు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ అంట. అంటే, ఖచ్చితంగా మంచి రోడ్డు సౌకర్యం ఇస్తామని ఇప్పటికీ చెప్పటం లేదు.నిధుల గురించి ప్రశ్నే లేదు. వచ్చే అయిదేళ్ళలో రోడ్లు, పార్కులు, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలతో స్మార్ట్ సిటీలుగా జిల్లాకేంద్రాలను అభివృద్ధి చేసేలా తొలి దశలో రూ.2,000 కోట్ల కేటాయింపు అని చెప్పారు. అంటే 26 జిల్లా కేంద్రాలకి జిల్లాకి వంద కోట్లు కూడా ఇచ్చే పరిస్థితి లేని ఈ ఆలోచనల్ని ఏ విధంగా నమ్మాలి? ఎంత అసమగ్రం?

### యువతకే ఉద్యోగాలు.. పక్క రాష్ట్రాలే గతి

ప్రతి ఏడాది కాలేజీల నుంచి బయటకు వస్తున్న వందలాది యువతీ యువకులకి ఇచ్చిన హామీ ఏంటో తెలుసా... పరిశ్రమలు కోసం జిల్లాలో పీపీపీ పద్ధతిలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తారట. అంటే, ఏదీ ఖచ్చితత్వం లేదు. ఐటీ ఎక్కడ వుంటుంది? తయారీ రంగం ఎక్కడ వుంటుంది? సేవారంగం ఎక్కడ అనే ఆలోచనలు లేవు. అసమగ్రంగా చెప్పేస్తే పోతుంది. ఎమ్ఎస్ఎమ్ఈలకు ఇప్పటికే రెండు సార్లు ప్రోత్సాహకాలు ఇచ్చాం. ఇకపై ప్రతి సంవత్సరం ఇచ్చేవిధంగా అడుగులు. అంటే గత ఐదేళ్లలో పరిశ్రమలకు సంబంధించి ఎంతహీనంగా విదిల్చారో చెప్పకనే చెప్పారు.

జాబ్ కాలెండర్ అనే మాట క్రితం మ్యానిఫెస్టోలో వుండేది. ఇప్పుడు అదీ పోయింది, క్రమం తప్పకుండా గ్రూప్-1, గ్రూప్-2 మొదలైన పోటీ పరీక్షల నోటీ ఫికేషన్లు ప్రకటించి.. యూపీఎస్సీ తరహాలో నిర్దిష్ట సమయంలో పరీక్షల నిర్వహణ చేస్తారట. అంతే కానీ క్యాలెండర్ అనే మాటని మాయం చేసేసారు. ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ కాలేజ్, ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు, ఇవన్నీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా తెలుగుదేశం ఎప్పుడో చేసింది. దాన్నే ఇప్పుడు కొద్దిగా మార్చి తిరుపతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, విశాఖలో స్టార్టప్ హబ్ అంటూ చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్టార్టప్ హబ్ అన్నీ ఎప్పుడు ఫలిస్తాయి అంటే, వాటీ చుట్టూ పరిశ్రమలు అనే కమర్షియల్ ఎకోసిస్టం అభివృద్ధి అయితేనే. అలాంటి ఎకో సిస్టం లేకపోతే, ఆ స్టార్టప్ ఆలోచనలు హైదరాబాద్‌కో, బెంగళూరుకో తరలి పోతాయి. గత ఐదేళ్లుగా జరిగిందదే. నిధుల లభ్యతను ప్రజలకు వివరించకుండా.. మళ్లీ అప్పులతో బండి లాగేయవచ్చనే మోసపు దూరాలోచనతో జగన్ రాసిన కరపత్రమే -వైసీపీ మ్యానిఫెస్టో -20204.



నీలాయపాలెం విజయకుమార్
టీడీపీ అధికార ప్రతినిధి

# బీసీ బతుకులపై కుట్ర

## వైసీపీ మేనిఫెస్టో- 24 సాక్షి

అమరావతి (చైతన్యరథం):

**ఐదేళ్ల క్రితం-**

విపక్షంలో ఉన్నపుడు -బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదు.. వెన్నెముక వర్గాలని ప్రకటించాడు జగన్. ఏలూరు బీసీ డిక్లరేషన్‌లో -బీసీలకు జరుగుతున్న అన్యాయంపై గావుకేకలు, పెడబొబ్బలు పెట్టిమరీ రాద్ధాంతం చేశాడు. 'ఒక్క ఛాన్స్' ఇచ్చి తనను గద్దెమీద కూర్చోబెడితే.. బీసీ బతుకుల్ని దరిద్రం గేటు దాటిస్తాననీ ప్రగల్భాలు పలికాడు. పాలకపక్షం తెలుగుదేశం ఏలుబడిలో -బీసీలకు తీరని అన్యాయమే జరిగిందన్నది అప్పటి జగన్ మాట.

**ఐదేళ్ల తరువాత-**

రాష్ట్రాన్నేలిన పాలకుడిగా.. 'బీసీలను వెన్నెముక వర్గాలు చేసేశాను' అంటూ తాజా మేనిఫెస్టోలో ప్రకటించుకున్నాడు జగన్. 2019 ఎన్నికలకు వైసీపీ మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా డీబీటీ ద్వారా రూ.1.28 లక్షల కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.53 వేల కోట్లు.. వెరసి 1.81 లక్షల కోట్లు బీసీ సంక్షేమానికి వెచ్చించామన్నది -2024 ఎన్నికల కోసం విడుదల చేసిన మేనిఫెస్టోలో జగన్ చేసిన తీర్మానం. విచిత్రం ఏంటంటే -మేనిఫెస్టోల్లో ప్రకటనలు కర్ణేంద్రియాలకు ఇంపుగా అనిపించొచ్చు. కాని -క్షేత్రస్థాయిలో బీసీల బతుకులు దారుణాతి దారుణమన్నది కంటికి కనిపిస్తోన్న దృశ్యం. తాజాగా వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టోని పరిశీలిస్తే -బీసీ సంక్షేమానికి నిలువు పాతరేసని అర్థమవుతోంది. ఐదేళ్ల పాలకుడు పదేళ్ల లెక్కలు చెప్పే విడ్డూరం వైసీపీ మేనిఫెస్టోలోనే కనిపిస్తోంది.గత ఐదేళ్ల పాలనాకాలంలో బీసీలకు ఎలాంటి సంక్షేమాన్ని అందించానో, అదే సంక్షేమాన్ని మరో ఐదేళ్లు కొనసాగిస్తానని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించడం జనాన్ని బీసీలను గొర్రెబాగులను చేయడమే!

'175 అసెంబ్లీ, 25 లోక్‌సభ.. మొత్తం 200 స్థానాల్లో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏకంగా 50శాతం అంటే 100 సీట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే 2024 ఎన్నికల్లో కేటాయించా'మంటూ బీసీ సంక్షేమం క్యాటగిరీలో చూపించడం జగన్ ఆతికి పరాకాష్ట. ఒక్క బీసీలకే 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చేసినంత బిల్డప్ చూపిస్తూ.. 'రాజకీయ సాధికారతనూ సాకారం చేసేశాం' అంటూ మేనిఫెస్టోలో నిస్సిగ్గుగా పేర్కొనడం చూస్తే.. 'పవిత్ర మేనిఫెస్టో'కు ఆయనిచ్చే ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు. 'బీసీల ఆర్థిక ఎదుగుదలకు అన్ని నామినేటెడ్, కాంట్రాక్ట్ వర్క్సులో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేశామని చెప్పడం -జగన్ ద్వంద్వ వైఖరికి నిలువుటద్దం. ఎందుకంటే -చట్టం అమలుపాలు శూన్యం కనుక.

ఏతా వాతా బీసీ సంక్షేమానికి కొత్తగా చేసేదేమీ లేదంటూనే, గత ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమాన్నే కొనసాగిస్తామని చెప్పడంలోని అంతరార్థం.. బీసీలకు విదిల్చేదేమీ లేదనే. బీసీ ఉప ప్రణాళిక అమలు, శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు, బీసీ జనగణన, బీసీల్లో ఉప కులాలకు 56 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటులాంటివన్నీ ప్రకటనలకే తప్ప, ఫలితాలకు కాదని -జగన్ గత ఐదేళ్ల పాలన చెప్పకనే చెప్పింది.

2019 ఎన్నికలకు ముందు బీసీలమీద అవ్యాజమైన ప్రేమ చూపించిన జగనే -గద్దెనెక్కిన తరువాత బీసీలను విసిరికొట్టాడు. బీసీ కార్పొరేషన్‌కు నిధులివ్వకుండా ఎండబెట్టాడు. రాయితీ రుణాలివ్వకుండా తరిమికొట్టాడు. అసలు హామీలే నెరవేర్చకుండా -వెనుకబడిన వర్గాలను మరింత వెనక్కి నెట్టేశాడన్నది కాదనలేని నిజం. నమ్మకంగా మాటలు చెప్పడం.. అవసరం తీరాక నయవంచనకు గురి చేయడం జగన్ నైజం అని నిరూపించుకున్నాడు. గత ఐదేళ్ల పాలనలో వెనుకబడిన వర్గాలకు జగన్ చేసిందదే! కులవృత్తులకూ ఎలాంటి ఆదరవు అందించకుండా కోలుకోలేని దెబ్బతీసిందీ జగనే. తెలుగుదేశం ఏలుబడిలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని గగ్గోలు పెట్టిన జగనే -గద్దెనెక్కగానే బీసీ సంక్షేమానికి చేసిన మొట్టమొదటి సాయం.. ఉన్న పథకాలను రద్దు చేయడం. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం హయాంలో ప్రవేశపెట్టిన అద్భుత పథకాలను జగన్ ఉక్కుపాదంతో తొక్కేశాడు. తెలుగుదేశం అమలు చేసిన ఒక్క ఆదరణతోనే -దర్జీలు, రజకులు, పాల వ్యాపారులు, నాయీబ్రాహ్మణులు, కార్పెంటర్లు, మత్స్యకారులు, భవననిర్మాణ కార్మికులు, కల్లుగీత కార్మికులు, చేనేత, కమ్మరి, కుమ్మరి, శిల్పి, మేదర, ఇత్తడి, మట్టి, స్వర్ణకారులున్నారు. అలాంటి ఆదరణను దెబ్బకొట్టి -139 బీసీ ఉప కులాలను రోడ్డున పడేసింది జగన్ సర్కారే. ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించాడు. అన్ని విధాలా బీసీలను దగా చేసి, ఐదేళ్లుగా యాతనకు గురి చేసిన జగన్ -తిరిగి 2024 మేనిఫెస్టోలో 'అదే సంక్షేమాన్ని' కొనసాగిస్తానని చెప్పడం.. పెత్తందారు బరితెగింపునకు నిదర్శనం కాకపోదు. 56 బీసీ ఉప కులాలకు కార్పొరేషన్లు పెట్టి.. అనుచరులకు పదవులు కట్టబెట్టి.. రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చాడే తప్ప.. బీసీల్లో ఒక్కరికీ రాయితీ రుణాలివ్వలేదు. పైగా -వైకాపా ఉత్సవ విగ్రహ చైర్మన్లకు రూ.40 కోట్ల ప్రజాధనం జీతభత్యాల పందేరం పెట్టాడంటే.. బీసీలపై జగన్ ప్రేమను ఎలా అర్థం చేసుకోవాలి. కార్పొరేషన్ నిధులనే ఉపకార వేతనాలుగా ఇస్తూ.. ఉపప్రణాళిక నిధులకు తూట్లుపొడుస్తూ.. కులగణనపైనా కప్పదాట్లు సాగించిన జగన్.. బీసీల్లోని అత్యంత వెనుకబడిన (ఎంబీసీ) వర్గాలకూ తీరని ద్రోహమే చేశాడు. తాజాగా మేనిఫెస్టో- 2024 విడుదల చేస్తూ గత ఐదేళ్ల సంక్షేమాన్ని అదే తీరున కొనసాగిస్తాను అని చెప్తున్నాడంటే.. అధికారమిస్తే బీసీలను మరో ఐదేళ్లు దగా చేస్తానని, బీసీల ఉనికినే దెబ్బతీస్తానని సర్మగర్భంగా చెప్తున్నట్టే. బీసీ ద్రోహికి బీసీలే తగిన బుద్ధి చెప్పాల్సిన తరుణమిది!!

చైతన్యరథం

# అబద్ధాల అంకెల గారడీ

అమరావతి, చైతన్యరథం: వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం నాడు 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశాడు. తన అలవాటు ప్రకారం హామీల అమలుపై మళ్లీ మళ్లీ అబద్ధాలను వల్లెవేశాడు. అంతటితో ఆగక.. అభివృద్ధిలోనూ, సంక్షేమంలోనూ, పరిపాలన లోనూ ఘోరంగా విఫలమై తాను... సమర్థవంతమైన పాలన కు, అభివృద్ధి, సంక్షేమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన చంద్రబాబు బ్రాండు దెబ్బతీయాలని ఆరాట పడ్డాడు. అందుకోసం అబద్ధాలతో అంకెల గారడీ చేయాలని ప్రయత్నించాడు. కానీ ఆ అంకెల్లోనే అడ్డంగా దొరికిపోయాడు.

- మేనిఫెస్టో విడుదల సందర్భంగా జగన్‌రెడ్డి అసత్యాలు
- చంద్రబాబు బ్రాండ్‌ను దెబ్బతీయాలనే ఆత్రం
- అంకెల్లో అడ్డంగా దొరికిపోయిన సీఎం

## అప్పులపై పచ్చి అబద్ధాలు

ఈ ఐదేళ్ల పాలనలో తాను చేసిన అప్పుల కన్నా చంద్రబాబు ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులే ఎక్కు వంటూ ఒక టేబుల్ వేసి చూపించాడు జగన్‌రెడ్డి. ఆ టేబుల్లో పర్సంటేజీలతో మాయ చేయడానికి ప్రయత్నిం చాడు. చంద్రబాబు పాలనలో అప్పుల పెరుగుదల రేటు తన పాలన కన్నా ఎనిమిది శాతం ఎక్కువగా ఉందని చూపించాడు. జగన్ రెడ్డి చూపించిన లెక్కల ప్రకారం రాష్ట్రం విడిపోయే సమయానికి అప్పటికే లక్షా 53వేల కోట్ల రూపాయల అప్పులు ఉండగా చంద్ర బాబు కొత్తగా 2లక్షల 49వేల కోట్ల రూపాయల అప్పు చేశాడు. ఇక జగన్‌రెడ్డి తన హయంలో మరో 2 లక్షల 91వేల కోట్ల రూపాయల అప్పులు చేశాడు. ఆయన లెక్కల ప్రకారమే చంద్రబాబు కంటే జగన్‌రెడ్డినే అధి కంగా అప్పు చేశాడు. కానీ మొత్తం అప్పుల్లో శాతాల లెక్కతీసి తానేదో తక్కువ అప్పులు తెచ్చినట్లు బిల్డప్ ఇచ్చాడు. వాస్తవానికి జగన్‌రెడ్డి చూపించినవి కూడా తప్పుడు లెక్కలు. చంద్రబాబు తెచ్చిన అప్పులు మాత్రం అన్నీ చూపించి తాను చేసిన అనేక రకాల ఇతర అప్పు లను దాచేశాడు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చాడు. మారిటైమ్ బోర్డు ఆస్తులను తనఖా పెట్టి అప్పులు తెచ్చాడు. ఏపీఎండీసీని గ్యారెంటీ గా పెట్టి అప్పులు చేశాడు. కాంట్రాక్టర్లకు రూ.90 వేల కోట్ల బిల్లులు బకాయి పడ్డాడు. ఉద్యోగులకు చెల్లించా ల్సిన 30వేల కోట్ల రూపాయలను ముందే వాడేసుకు న్నాడు. కార్పొరేషన్ల నుండి 94వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్నాడు. ఇవి కాక నాన్ గ్యారెంటీ రుణా లు మరో 95వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేశాడు. ఈ అప్పులన్నీ కలిపితే జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అదనంగా దాదాపు ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేశాడు. ఇంత భారీ స్థాయిలో అప్పు చేసి కూడా తన కంటే చంద్రబాబే అధికంగా అప్పులు చేశాడంటూ అబద్ధాలు చెప్పి అభాసుపాలయ్యాడు.

## పన్నుపోటు ఎవరిది?

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండీ ప్రజలపై భారాలు మోపుతూనే ఉన్నారు. దాదాపు 24 రకాల పన్నులు వేసి లక్షన్నర కోట్ల రూపాయల అదన పు భారాన్ని ప్రజలపై మోపారు. దీంతో బావురుమన్న ప్రజలు బదులు తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్‌రెడ్డిని ఇంటికి పంపించడానికి రెడీ అయి పోయారు. దీన్ని గమనించిన జగన్‌రెడ్డి తాను వేసిన పన్నుల కన్నా చంద్రబాబు వేసిన పన్నులే అధికమం టూ అంకెల గారడీకి తెరతీశాడు. ఐదేళ్ల పాటు వసూ లైన పన్నులను రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో సగటు శాతాన్ని చూపిస్తూ తన కన్నా చంద్రబాబు పాయింట్ 22(.22)శాతం అదనంగా పన్నులు వేశారని అబద్ధా లను చెప్పే ప్రయత్నం చేశాడు. ప్రభుత్వాలకు పన్నుల ఆదాయం రెండు రకాలుగా లభిస్తుంది. రాష్ట్ర ప్రజల ఆదాయం పెరుగుతూ ఉంటే పన్నుల ఆదాయం పెరు గుతుంది. ఒక వేళ రాష్ట్ర ఆదాయం పెద్దగా పెరగక పోయినా ప్రజలపై అధికంగా పన్నుల భారాన్ని మోపి నా పెరుగుతుంది. చంద్రబాబు పాలన కాలంలో ప్రజల సంపద పెరిగింది. ఆయన అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తి 4.37లక్షల కోట్ల రూపా యలు ఉండగా చివరి ఏడాదికి అది రెండింతలు పెరిగి 8.73 లక్షల కోట్లకు చేరుకుంది. అంటే ప్రజల సంపద పెరిగింది. ఇందుకుకారణం పట్టిసీమ నిర్మాణం, అక్వా కల్చర్‌కు ఇచ్చిన ప్రాధాన్యం, వ్యవసాయంలో డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌లకు ఇచ్చిన ప్రోత్సాహంతోపాటు కియా,జాకీ, హీరోహోండా, హెసిఎల్ లాంటి మల్టీ నేషనల్ కంపెనీలను ఆహ్వానించి పరిశ్రమలు పెట్టించి ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలో 20లక్షల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన కారణం గా ప్రజల సంపద పెరిగింది. ఆ ఐదేళ్ల కృషి ప్రభావం ఆ తర్వాత కూడా కనిపిస్తుంది. ఆ తర్వాత పాలకుడు ఆ విధానాలను కొనసాగిస్తే రెండింతలు కాస్తా మూడిం తలుగా పెరిగే అవకాశముంది. కానీ జగన్‌రెడ్డి విధ్వం సక పాలనతో అభివృద్ధి నిలిచిపోయింది. చంద్రబాబు చేసిన అభివృద్ధి ప్రభావం కారణంగానే స్థూల జాతీయో త్పత్తి 8.73లక్షల కోట్ల నుండి 14లక్షల కోట్లకు చేరు కుంది. అంటే కేవలం 60శాతం మాత్రమే పెరుగుదల ఉంది. అదే పన్నుల ఆదాయంలో అయితే దాదాపు వంద శాతం పెరుగుదల ఉంది. 2019 నాటికి రూ. 57 వేల కోట్లుగా ఉన్న పన్ను ఆదాయం 97 వేల కోట్ల రూపాయలకు పెరిగింది. అంటే సంపద సృష్టించిన దాన్ని కన్నా పన్నుల ఆదాయం జగన్‌రెడ్డి పాలనలో అధికంగా ఉంది. చంద్రబాబు హాయంలో ఐదేళ్లలో పన్నుల వసూళ్లే 2,21,880కోట్ల రూపాయలుగా ఉం డగా.. జగన్‌రెడ్డి పాలనలో 3,70,294కోట్ల రూపాయ ల ఆదాయం వచ్చింది. అంటే దాదాపు లక్షన్నర కోట్ల రూపాయల అదనపు పన్ను ఆదాయం వచ్చింది. మరి నీవు చూపించిన లెక్కల ప్రకారమే ప్రజలను పన్ను పోటు పొడిచింది ఎవరు జగన్‌రెడ్డి?

## ఆస్తుల పెంపుదల ఖర్చుపైనా అబద్ధాల గారడీ

రాష్ట్ర ప్రభుత్వం తన మొత్తం బడ్జెట్‌లో ఆస్తుల పెంపుదల కోసం ఎంత ఖర్చు పెడుతున్నారనే దాని పైన ఆ రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. దీన్నే మూలధనవ్యయం అని అంటారు. జగన్‌రెడ్డి రాష్ట్రంలో మౌలికసదుపాయలపై ఎటువంటి ఖర్చు చేయకుండా కేవలం బటన్ నోక్కుతూ రాష్ట్రాన్ని దివాళా తీయించా డని మేధావులతోపాటు ప్రజలు కూడా భావిస్తున్నారు. దీంతో భవిష్యత్తు తరాలు నాశనమవుతాయని భయ పడతున్నారు. అందుకే జగన్‌రెడ్డి పాలనకు ఇక ఫుల్ స్టాప్ పెడదామని డిసైడ్ అయ్యారు. ఇది గమనించిన జగన్‌రెడ్డి మూలధన వ్యయంలోనూ చంద్రబాబు కంటే తానే గొప్పగా ఖర్చు చేశాననని చెప్పడం కోసం అంకెల గారడీ చేశాడు.ఐదేళ్ల పాటు రెండు ప్రభుత్వాలు మూల ధన వ్యయంపైన చేసిన ఖర్చును లెక్కించి తానే చంద్ర బాబు కంటే సగటున ఏడాదికి రెండువేల కోట్ల రూపా యల చొప్పున అదనంగా మూలధన వ్యయానికి ఖర్చు చేసినట్లు చూపించారు. జగన్‌రెడ్డి ఇక్కడ చావు తెలివి తేటలను ప్రయోగించాడు. వాస్తవానికి అసలు మొత్తం బడ్జెట్ ఎంత...అందులో మూలధన వ్యయం శాతం ఎంత అనేది చూడాలి. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో మొత్తం బడ్జెట్ ఏడు లక్షల కోట్ల రూపాయలు కాగా సగటున ఏడాదికి 11శాతం చొప్పున మూలధన వ్యయంపైన ఖర్చు చేశారు. అదే జగన్‌రెడ్డి పాలనలో ఐదేళ్లలో మొత్తం బడ్జెట్ 12 లక్షల కోట్ల రూపాయలు కాగా అందులో ఏడాదికి సగటున మూలధన వ్యయం 6.8శాతం మేరకుమాత్రమే ఖర్చుచేశాడు.అంటే చంద్ర బాబుతో పోల్చుకుంటే ఏడాదికి సగటున 4.2 శాతం తక్కువగా మూలధనంపై ఖర్చు పెట్టాడు.కానీ జగన్‌రెడ్డి అలవాటు ప్రకారం అబద్ధాలు ఆడాడు. కానీ దొరికి పోయాడు.

## జగన్‌రెడ్డి అదనపు సంక్షేమం ఖర్చు సంవత్సరానికి రూ.3 వేల కోట్లు లోపే!

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్లుగా సంక్షేమ పథకాల కోసం డీబీటీ, నాన్ డీబీటీ కింద సంవత్సరానికి రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు శనివారం 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా తెలిపారు. ఈ నేపథ్యంలో ఒకవేళ అధికారంలోకి వస్తే రానున్న ఐదేళ్లలో సంక్షేమంపై అదనంగా ఆయన ఎంత ఖర్చుకు సిద్ధమయ్యారన్న ప్రశ్న ఆసక్తి రేపింది.

2024 ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కేవలం రైతు భరోసా, అమ్మఒడి, సామాజిక పింఛన్లలోనే నామమాత్రపు పెంపును ప్రతిపాదించారు. రైతు భరోసా కింద ప్రస్తుతం ఉన్న లబ్ధిదారులు 54 లక్షల మందికి ఒక్కో రైతుకు సంవత్సరానికి రూ.2,500 అదనంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈమేరకు ఈ పథకం కింద వచ్చే ఐదేళ్లలో అదనంగా అయ్యే ఖర్చు రూ.6,750 కోట్లు.

అమ్మఒడి కింద 44.48 లక్షల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.2వేలు పెంచుతామన్నారు. దీనికి వచ్చే ఐదేళ్లలో అదనపు ఖర్చు రూ.4,448 కోట్లు.

65 లక్షల పింఛన్ దారులకు 2028 జనవరి 1న రూ.250, 2029 జనవరి 1న మరో 250 పెంచితే అదనంగా అయ్యే ఖర్చు మొత్తం రూ.3,575 కోట్లు.

ఈ విధంగా జగన్ రెడ్డి 2024 ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సంక్షేమ పథకాల కింద వచ్చే ఐదేళ్లలో అయ్యే అదనపు ఖర్చు రూ.14,763 కోట్లు. అంటే సంవత్సరానికి రూ.2,952 కోట్లు.

## కేంద్రమంటే 'లెక్క' లేని జగన్‌రెడ్డి

కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో నెగ్గాడు జగన్‌రెడ్డి. కానీ గెలిచాక తనపైన, తన అనుయాయుల పైన ఉన్న కేసుల నుండి తప్పించుకోవడానికి ఢిల్లీకి మోకరిల్లాడు. ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తెచ్చిగానీ, లాబీయింగ్ చేసి గానీ కేంద్ర నుండి నిధులు తీసుకురావడంలో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే ఈవిషయాన్ని కప్పిపుచ్చుకునేందుకు జగన్‌రెడ్డి మరో పల్లవి అందుకున్నాడు. చంద్రబాబు హయం కంటే తన పాలనా కాలంలో కేంద్రం నుండి వచ్చిన కేటాయింపులు తక్కువేనని, అయితే తద్వారా తాము కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితి నుండి మెరుగ య్యామనే వాదన తీసుకొచ్చాడు.

ఇది పూర్తిగా తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకునే వాదన. చంద్రబాబు పాలన కంటే రాష్ట్ర స్థూల ఉత్పత్తి మరో ఐదు లక్షల కోట్ల రూపాయలు పెరిగింది.

ఈ మేరకు కేంద్రం నుండి నిధులు, గ్రాంటులు రాష్ట్ర ప్రభుత్వం లాబీయింగ్ చేసి తెప్పించుకోవాలి. కానీ చంద్రబాబు పాలనా కాలంలో రాష్ట్రానికి వచ్చిన మొత్తం ఆదాయంలో కేంద్ర నిధుల నుండి 47.22శాతం రాగా జగన్‌రెడ్డి పాలనలో కేంద్ర నిధుల నుండి 46.54శాతం మాత్రమే వచ్చాయి. రాజ్యసభలో వైసీపీ సభ్యుల మద్దతు కేంద్ర ప్రభు త్వానికి కీలకంగా మారినప్పటికీ దాన్ని ఉపయోగించు కొని రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యాడని తాను చూపించిన అంకెల ద్వారానే స్పష్టం చేశాడు.

## ఎవరిది సుపరిపాలన?

చంద్రబాబు సంపదను సృష్టించలేదని, ఆయన మంచి పరిపాలకుడు కాదంటూ విషప్రచారాన్ని ప్రారం భించిన జగన్‌రెడ్డి మేనిఫెస్టో విడుదల సందర్భంగానూ మరోసారి టీడీపీ అధినేత బ్రాండును దెబ్బతీసేందుకు ఆతృత పడ్డాడు. రెవిన్యూ లోటు ఉండడమే పెద్ద తప్పు అన్నట్లుగా పేర్కొన్నాడు. అసలు ప్రపంచంలో రెవిన్యూ లోటు లేని దేశాలు ఏవైనా అభివృద్ధి చెందాయా? అప్పులు తీసుకురావడం తప్పు కాదు... కానీ దాన్ని చంద్రబాబు లాగా సంపద సృష్టికి ఉపయోగించమా... లేక జగన్‌రెడ్డి లాగా పప్పుకూడు తిన్నమాఅన్నదే ప్రధా నం. రాష్ట్ర విభజన గాయాలతో కొట్టుమిట్టాడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక దరికి తీసుకురావడమే కాక అభివృద్ధిని పరుగులు పెట్టించాడు చంద్రబాబు.

రాష్ట్ర వృద్ధి రేటు 10శాతం దాటగా దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన జగన్‌రెడ్డి.. తన విధ్వంసక పాలనలో ఆరు శాతానికి తగ్గించాడు. కేవలం అభివృద్ధి మాత్రమే కాక సంక్షేమంలోనూ చంద్రబాబు తన మార్క్ చూపిం చాడు.

బడుగు బలహీన వర్గాలకు వందకు పైగా పథ కాలను ప్రవేశపెట్టారు.

చంద్రబాబు తన ఐదేళ్ల మొత్తం బడ్జెట్‌లో సగటున 45శాతం సంక్షేమం పైన ఖర్చు పెట్టగా జగన్‌రెడ్డి తనమొత్తం బడ్జెట్‌లో 24 శాతం మాత్రమే ఖర్చుపెట్టాడు. ఇక ఎవరిది సుపరిపాలనో ప్రజలు ఇప్ప టికే ఒక నిర్ణయానికి వచ్చారు. నిరాశ, నిస్సహాయ స్థితి లో ఉన్న జగన్‌రెడ్డి అబద్ధాల అంకెల గారడీ ఎంతగా చేసినప్పటికీ ప్రజలు మరోసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరు.

## వైకాపా మేనిఫెస్టో-24

# మరో నవమోసాల పుట్ట!

- అంకెల గారడీ.. అలవిగాని అబద్ధాలు
- విపక్షాలపై విషం చిమ్మడమే లక్ష్యంగా..
- వైసీపీ ఓటమికి స్వీయ వీలునామా..?

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి -ఉన్న శిధిలాలలనూ పూర్తిగా నేలమట్టం చేయడానికే పూనుకున్నట్టు కనిపిస్తోంది. 2019లో అబద్ధాలు, మోసపూరిత అంశాలతో మేనిఫెస్టోను విడుదల చేసి.. ఐదేళ్లు రాష్ట్ర ప్రజలకు రిక్తహస్తం చూపించిన జగన్‌రెడ్డి -2024 ఎన్నికలకు సంబంధించి మరో నవమోసాల మేనిఫెస్టోను విడుదల చేశారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా 1.36 గంటలపాటు మాట్లాడిన జగన్ మాటల్లో నీరసం, నిస్సత్తువ, అబద్ధాలను ప్రజలు నమ్ముతారో లేదోనన్న బెరుకే కనిపించింది. 99 శాతం హామీలను నెరవేర్చానని ఖచ్చితంగా, గట్టిగా చెప్పుకోలేకపోయిన జగన్‌రెడ్డి -ఐదేళ్ల సంక్షేమాన్ని మళ్లీ మళ్లీ ఏకరువు పెడుతూనే.. అదే సంక్షేమాన్ని కొనసాగిస్తానని మాత్రమే చెప్పగలిగాడు. పాత మేనిఫెస్టో అమలులో పూర్తిగా విఫలమైన జగన్‌రెడ్డి -కనీసం కొత్త మేనిఫెస్టోని సంపూర్ణ అమలు చేయగలనన్న భరోసాను ఇవ్వలేకపోవడం.. ఎన్నికల ముందు వైసీపీ నిస్సత్తువను తేటతెల్లం చేస్తోంది. మొత్తంగా జగన్ ప్రసంగంలో -ఆత్మస్తుతి పరనింద తప్ప ప్రజలకు పనికొచ్చే అంశం ఒక్కటీ లేకపోవడం -పవిత్ర గ్రంథంగా చెప్పుకుంటున్న మేనిఫెస్టో పట్ల వైసీపీ చిత్తశుద్ధి స్పష్టమవుతోంది.

### అంకెల గారడీ.. అలవిగాని అబద్ధాలు

ఇప్పుడున్న రాష్ట్ర బడ్జెట్ రూ.2.2 లక్షల కోట్లు. రానున్న ఐదేళ్లలో రూ.3.2 లక్షల కోట్లకు పెరిగే అవకాశాలు లేకపోలేదు. భవిష్యత్‌పై ఏమాత్రం అవగాహనలేని జగన్ -పాతవాటిని కొనసాగిస్తామన్నారే తప్ప, అదనంగా పెంచి ఇస్తామన్న హామీలు నామమాత్రం. అమ్మఒడికి రూ.2వేలు పెంచి ఒక బిడ్డకే ఇస్తానని మేనిఫెస్టోలో చెప్పుకున్నాడు జగన్. ఎందరు బిడ్డలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తామని చంద్రన్న హామీ ఇవ్వడం తెలిసిందే. ఇద్దరు బిడ్డలుంటే ఎన్డీయే ప్రభుత్వం రూ.30 వేలు ఇవ్వనుంది. జగన్ ఇచ్చేది ఒక్క బిడ్డకు రూ.17 వేలు, అందులో రూ.2 వేలు కోతకోసి నికరంగా ఇచ్చేది రూ.15 వేలు మాత్రమే. ఇక -రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతున్నట్టు మేనిఫెస్టో మాటగా చెప్పాడు జగన్. టీడీపీ మేనిఫెస్టోలో అన్నదాత పథకం ద్వారా రైతుకు ఏడాదికి రూ.20 వేలు హామీ ఇచ్చింది. అలాగే -పింఛన్ల పెంపు 2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతామని జగన్ హామీ ఇచ్చాడు. అంటే మొదటి మూడేళ్లు మొండిచేయేనని చెప్పకనే చెప్పాడు. అదే పింఛనును చంద్రబాబు రూ.4వేలకు పెంచి 2024 ఏప్రిల్ నుంచి ఇస్తానని హామీ ఇచ్చారు. గతంలో రూ.200 వున్న పింఛనును రూ.2 వేలు చేసింది చంద్రబాబునన్న విషయం నవ్యాంధ్రకు తెలిసిందే. ఈ మూడు అంశాలలో తప్ప, జగన్ మేనిఫెస్టోలోని ఇతర పథకాలలో చెప్పుకోదగ్గ పెంపుదల ఏదీ లేదు. పైగా -ప్రభుత్వ నిధులు, ప్రకృతి వనరులు కొల్లగొట్టడానికి అనువైన అంశాలను అట్టిపెట్టుకున్నారే తప్ప పేదలకు ఉదారంగా ఇచ్చిన హామీలు శూన్యం.

### ఇప్పుడూ నిజాలు చెప్పని జగన్

ప్రతి ఎన్నికల సభలోనూ -మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌తో పోల్చి చెప్తుంటాడు జగన్. అలాంటి పవిత్ర గ్రంథంలో పేర్కొన్న అంశాలు, హామీలను 99శాతం అమలు చేశానని పచ్చి అబద్ధం చెప్పడం.. పవిత్ర గ్రంథంపట్ల జగన్‌కున్న గౌరవాన్ని తేటతెల్లం చేస్తోంది. మద్యాన్ని నిషేధించిన తరువాతే ఓట్లు అడుగుతానని గత మేని ఫెస్టోలో ప్రకటించిన జగన్-ఆ మాట తప్పాడు. పైగా నాసిరకం మద్యాన్ని రాష్ట్రంలో పరవళ్లు తొక్కించి -ప్రజారోగ్యాన్ని సర్వనాశనం చేశాడు. చేస్తానన్నది చేయకుండా -చేయకూడని పని చేసి మేనిఫెస్టోనే అవమానించాడు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానన్న హామీపైనా జగన్ ముడమ తిప్పాడు. ఇసుక, పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానన్న హామీనీ తుంగలో తొక్కాడు. 25 లక్షల ఇళ్లు నిర్మిస్తానన్న హామీని గాలికొదిలేసి, అంగన్వాడీ, ఆశా, హోం గార్డుల జీతాలు తెలంగాణ కన్నా రూ.1000 అదనంగా పెంచుతానన్న హామీని విస్మరించి, మెగా డీయస్సీని, సీపీయస్ రద్దుపై ముడమ తిప్పి.. మేని ఫెస్టోలోని 85 శాతం హామీలను ఉల్లంఘించి.. 99 శాతం నెరవేర్చానని అబద్ధాలు చెప్పడం జగన్‌కే చెల్లు.

### విషం చిమ్మడమే లక్ష్యంగా...

తాను సత్యవంతుడినని చెప్పుకుంటే -ఎదుటివాళ్లంతా అసత్యవంతులవుతారన్న పిచ్చి భ్రమ జగన్‌ది. అందుకే -తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చి.. విపక్షాలపై విషం జిమ్మి జనాన్ని నమ్మించాలని చూస్తుంటాడు. ఇది జగన్‌కే సాధ్యమైన రాజకీయం. అందుకే -తన గత మేనిఫెస్టోని అమలు చేసేశానని చెప్పుకుంటూనే.. టీడీపీ మేనిఫెస్టో హామీలు అమలు చేయలేదని పచ్చి అబద్దాలు ఉటంకించాడు. అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, పసుపు-కుంకుమ, అన్నదాత సుఖీభవ, చంద్రన్న బీమా, అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లాంటి 100 టీడీపీ సంక్షేమ పథకాలు అమలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమైతే.. రద్దు చేసింది వైసీపీ ప్రభుత్వం. ఆ విషయాన్ని రివర్స్‌లో గోబెల్స్ ప్రచారం చేయడం జగన్ దగాకోరుతనానికి పరాకాష్ట. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉప ప్రణాళిక నిధులను దారి మళ్లించకుండా ఆ వర్గాల స్వయం ఉపాధిని చంద్రన్న పెంచితే, జగన్‌రెడ్డి ఆ నిధుల్ని దారి మళ్ళించడం నవ్యాంధ్రకు తెలీంది కాదు. నమ్మరని తెలిసినా పచ్చి అబద్ధాలే చెప్పడం జగన్‌కు అబద్ధంతో పెట్టిన విద్య. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.68 వేల కోట్లు ఖర్చు చేస్తే, జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.30 వేల కోట్లు. జగన్ దాచేసినంత మాత్రాన -నిజాలు నిజాలు కాకుండా పోతాయా? రూ.5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 5.13 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది చంద్రబాబు ప్రభుత్వం. 10 వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు నిర్మించిందీ చంద్రబాబు ప్రభుత్వమే. ఈ విషయాలు పాలకపక్షమైన వైసీపీకీ తెలిసినా -విషం చిమ్మడమే ధ్యేయంగా మేనిఫెస్టో ప్రసంగంలో పచ్చి అబద్దాలు ప్రచారం చేయడం -ముఖ్యమంత్రి స్థాయి దిగజారడం, నైతికంగా ఓటమిని అంగీకరించడమే అవుతుంది.

అటు సంక్షేమం, ఇటు అభివృద్ధిలో చంద్రబాబు ప్రభుత్వాన్ని ఎత్తిచూపే నైతిక హక్కు జగన్‌కు ఎంతమాత్రం లేదు. పైగా -నేటికీ ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో తెదేపా మేనిఫెస్టో కనిపిస్తున్నప్పటికీ.. అంతర్జాలం నుంచి మేనిఫెస్టో కాపీని తొలగించారంటూ పచ్చి అబద్ధాలు చెప్పిన జగన్ -ఎన్నికలను ఎదుర్కోడానికి ఎంత భయపడుతున్నాడో చెప్పకనే చెప్పుకున్నట్టయ్యింది. వైసీపీ మేనిఫెస్టో-24తో జగన్ తన ఓటమికి తనే వీలునామా రాసుకున్నాడన్నది రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో చెప్తోన్న మాట.



తాను సత్యవంతుడినని చెప్పుకుంటే -ఎదుటివాళ్లంతా అసత్యవంతులవుతారన్న పిచ్చి భ్రమ జగన్‌ది. అందుకే -తన చేతకాని తనాన్ని కప్పిపుచ్చి.. విపక్షాలపై విషం జిమ్మి జనాన్ని నమ్మించాలని చూస్తుంటాడు. ఇది జగన్‌కే సాధ్యమైన రాజకీయం. అందుకే -తన గత మేనిఫెస్టోని అమలు చేసేశానని చెప్పుకుంటూనే.. టీడీపీ మేనిఫెస్టో హామీలు అమలు చేయలేదని పచ్చి అబద్ధాలు ఉటంకించాడు.

---

# దళిత ద్రోహి.. మళ్లీ మళ్లీ!!

## భయపెడుతున్న వైసీపీ మేనిఫెస్టో-24

*దళితులను ఉద్ధరిస్తానన్న జగన్ మాటలు నమ్మి -గత ఎన్నికల్లో రిజర్వుడు స్థానాలను గంపగుత్తగా అప్పగించారు దళితులు. జగన్‌ను నమ్మిన పాపానికి -ఐదేళ్లపాటు ఊచకోతకు గురయ్యారు. కమిలిపోయిన బతుకుల నుంచి కోలుకోక ముందే -తనను మరోసారి నమ్మమంటూ దళితుల ముందుకొచ్చాడు పెత్తందారు జగన్. 2024 ఎన్నికలకు సంబంధించి వైసీపీ విడుదల చేసిన ఊకదంపుడు మేనిఫెస్టోలో -దళిత సంక్షేమానికి మునుపటి కల్లిబొల్లి హామీలను కట్ అండ్ పేస్ట్ చేశాడు సీఎం జగన్. ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం '2019 మేనిఫెస్టోలో..' చెప్పిన పాఠమునే చదువుకొనవలెను! -అంటూ నిస్సిగ్గుగా పేర్కొన్నాడు. గత ఐదేళ్ల పాలనా కాలంలో తాను అమలు చేసిన దళిత సంక్షేమం -క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలాలిచ్చింది.. దళితులకు ఏమేరకు న్యాయం జరిగిందన్న అధ్యయనం చేపట్టే తీరక కూడా జగన్‌కు లేదన్న విషయం -తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టో చెప్పకనే చెబుతుంది. ఎస్సీలకు డీబీటీ ద్వారా 5 ఏళ్లలో రూ.45,412 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.23,469 కోట్లు అందించాం. ఎస్టీలకు డీబీటీ ద్వారా ఐదేళ్లలో రూ. 13,389 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.5,963 కోట్లు అందించామన్న ముతక లెక్కలు తప్పితే.. తన ఏలుబడిలో దళితుల వాస్తవ పరిస్థితిపై దృష్టిపెట్టిన పాపాన పోలేదన్నది జగన్ మేనిఫెస్టో చెప్తోన్న నిఖార్సయిన నిజం. పాలకుడి కళ్లతో చూసే వాళ్లకు -రాష్ట్రంలో దళితుల అభ్యున్నతి అద్భుతమే. అందుకే -మరో ఐదేళ్లు అంతే ముతక మొత్తాలతో 'దళిత సంక్షేమానికి దారులు తీస్తానంటూ' జగన్ ప్రకటించుకోగలిగాడు. ఐదేళ్లలో దళితులకు ఏం చేయబోతున్నాడో కొత్తగా చెప్పాల్సిన పనిలేకుండా -2019 ఎన్నికలనాటి మేనిఫెస్టోలో ఉటంకించిన అంశాలనే మళ్లీ ప్రస్తావిస్తూ 'మరో ఐదేళ్లు ఇదే తరహా సంక్షేమం కొనసాగించబడును' అని పేర్కొనడం అహంభావి బరితెగింపునకు అచ్చమైన నిదర్శనం. పైగా -మేనిఫెస్టోలో చెప్పకపోయినా 'ఎస్సీ, ఎస్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవులిచ్చాం. విజయవాడలో రూ.404 కోట్లతో 206 అడుగుల అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం నిర్మించామని చెప్పుకోవడం విడ్డూరం. నిలువెత్తు అంబేద్కర్‌ను నగరం నడిబొడ్డున నిలబెడితే -దళితులు సాధికారత సాధించినట్టేనా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్షతో గిరిజనులకు మెరుగైన వైద్యం అందించామని, గిరిజన ప్రాంతాల్లో 24/7 వైద్య సౌకర్యం కల్పించామని జగన్ చెప్తుంటే -అడవుల్లో డోలీలు వేసుకుని డెడ్‌బాడీలను, గర్భిణులను ఎందుకు తీసుకెళ్లాల్సి వస్తోందన్న ప్రశ్నలు ఉత్పన్నం కాకపోవు.*

*రాష్ట్రస్థాయిలో ఒక చైర్మన్, ఐదుగురు సభ్యులతో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశామని, వచ్చే ఐదేళ్లూ ఇది కొనసాగుతుందని జగన్ మేనిఫెస్టోలో చెప్పుకోవడం -దళితులను అందంగా దగా చేయడమే. ఐదేళ్ల జగన్ పాలనలో -అంటిన రక్తపు చారికల తడిని తడిమితే.. మండుతున్న దళిత సమాజం గుండె చప్పుడు వినిపించకపోదు. ఎస్సీ ఎస్టీ సమాజాల పట్ల జగన్ అంతటి పగను ప్రదర్శించాడు. తన ప్రభుత్వంలోని దళిత మంత్రులనే తన కాళ్లదగ్గర పడేసుకుని దళిత జాతిని తీరని అవమానాలకు గురి చేసిన పెత్తందారు పలుకుల్లోని సంక్షేమాన్ని నమ్మేదెవరు?*

*ఏ ముఖ్యమంత్రి హయాంలోనూ జరగని నేరాలు, ఘోరాలు, అవమానాలు -దళిత జాతికి జరిగింది జగన్ జమానాలోనే. 'నా ఎస్సీలు.. నా ఎస్టీలు..' అంటూ హైపిచ్ స్పీచులిస్తూనే.. దళితులను పంచమ జాతులుగా పరిగణించింది ఈ పెత్తందారే. ఎస్సీ ఉప ప్రణాళికనుంచి నాలుగేళ్లలో రూ.24వేల కోట్లు మళ్లించింది జగనే. ఎస్టీ ఉప ప్రణాళికకు రూ.6.5వేల కోట్లకు కోత పెట్టిందీ అతనే. నవరత్నాలుగా చెప్పుకునే నవమోసాలకు కేటాయింపుల్ని మళ్లించి -దళిత, గిరిజన వికాశానికి విఘాతం కలిగించిన ఘనత ముమ్మాటికీ జగన్‌దే. విధ్వంసాన్ని అక్కడితో ఆపలేదు. ఎస్సీ ఎస్టీల ఉన్నతికి నిరుటి ప్రభుత్వం అమలు చేసిన 27 సంక్షేమ పథకాలపైనా వేటువేసిన దళిత ద్రోహి జగన్! దళితులకు జరుగుతోన్న అన్యాయంపై ఉద్యమించి.. 12 అంశాలతో ఐకాస వెలువరించిన డిక్లరేషన్, జగనన్న పాపాలకు, వైకాపా ద్రోహాలకు నిలువుటద్దం కాదని ఎవరనగలరు? ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ వెన్నువిరిచాడు.*

*దళితుల ఉన్నత చదువులకు నిచ్చెనలాంటి పథకాలను కాలరాశాడు. హేతుబద్దీకరణ సాకుతో స్కూళ్ల మూసేశాడు. వైఎస్సార్ బీమాను పాడెక్కించాడు. దళితులైన పాపానికి ఒక సుధాకర్‌ని, సీబ ఆనందరావుని, ఓం ప్రతాప్‌నీ, దళిత యువతి రమ్య జీవితాలు అర్థాంతరంగా ఆగిపోవడానికి జగన్ సర్కారే కారణం. దళిత జాతి గుండెను భగ్గున మండించే దాష్టీకాలు, ఊచకోతలు, హత్యలు, హత్యాయత్నాలూ చోటుచేసుకున్నదీ ఈ నియంత ఏలుబడిలోనే. 'ఇదిగో దళితులకు నేను చేసిన సంక్షేమం, ఇదే నేను చేయబోయే సంక్షేమం' అంటూ జగన్ మేనిఫెస్టోలు విడుదల చేసినంత మాత్రాన.. దళితులు నమ్ముతారా? నమ్మగలరా? దళితులకు న్యాయం జరిగేదెక్కడ? ఎప్పుడు??*

## టూకీగా..

### ఎన్నికల అధికారికి మంత్రి సీదిరి బెదిరింపులు

పలాస: ఎన్నికల అధికారులపై మంత్రి అప్పలరాజు దూషణలకు దిగారు. చేతనైంది చేసుకోవాలని బెదిరించారు. శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా ప్రచారం నిర్వహిస్తున్న అప్పలరాజు ప్రచార రథం నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో ఎన్నికల అధికారి ఆశాలత దానిని ఆపారు. వాహనాన్ని నిబంధనలకు విరుద్ధంగా రూపొందించారని అభ్యంతరం చెప్పారు. దీంతో మంత్రి ఆగ్రహానికి గురయ్యారు. ప్రచార రథంతో పాటు, ఒక లక్ష రూపాయలు ఆమెకు ఇచ్చేయండంటూ తన అనుచరులను ఆదేశించారు. మీ ఇష్టమొచ్చినట్లు తయారు చేసి వాహనాన్ని తిరిగి ఇవ్వాలని అధికారితో మాటల యుద్ధానికి దిగారు. నిబంధనలు చెబుతుంటే గొడవ పెట్టుకుంటారేంటని మంత్రిని ఆశాలత ప్రశ్నించారు. దీంతో మంత్రి ఆవేశంతో రెచ్చిపోయారు. ఇంకోసారి వైకాపా ప్రచార రథం ఆపితే బాగోదని హెచ్చరించారు. తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండని.. మీరొక్కరే విధులు నిర్వర్తిస్తున్నారా అని అధికారిని బెదిరించారు.

### ప్రచారంలో నిరసన సెగ
### శ్రీరంగనాథరాజును నిలదీసిన కాపు నేతలు

ఆచంట: పశ్చిమగోదావరి జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీమంత్రి శ్రీరంగనాథరాజుకి చేదు అనుభవం ఎదురైంది. ఆచంట నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీరంగనాథరాజు పెనుగొండ మండలం సిద్ధాంతం నక్కావారిపాలెంలో ప్రచారానికి వెళ్లగా స్థానికుల నుంచి నిరసన సెగ తగిలింది. సిద్ధాంతం అభివృద్ధిని తుంగలో తొక్కటమే కాకుండా, ఆరు కాపుసంఘాలను అవమానించారంటూ రంగనాథరాజును వైసీపీ కాపు నేతలు నిలదీశారు. కాపులకు ఐదేళ్లలో చేసిందేమిటని రంగరాజుపై ప్రశ్నల వర్షం కురిపించారు. స్థానికులకు సమాధానం చెప్పలేక శ్రీరంగనాథరాజు ప్రచారం విరమించుకుని వెనుదిరిగారు. శ్రీరంగనాథరాజును ప్రజలు నిలదీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

### టీడీపీ కార్యకర్తపై వైసీపీ మూకల దాడి

పుట్టపర్తి: శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో వైసీపీ మూకలు రెచ్చిపోయాయి. కొత్తచెరువు మండలం బండపల్లిలో టీడీపీ కార్యకర్త ఆయూబ్‌ఖాన్‌పై వైసీపీ నేతలు మూకుమ్మడిగా దాడి చేశారు. ఒంటిపై దుస్తులు చించేసి మరీ చితకబాదారు. ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన టీడీపీ అభ్యర్థి సింధూరరెడ్డికి అయూబ్ ఖాన్ కుమార్తె పూలమాల వేయడంతో దాడికి పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థికి పూలమాల వేయిస్తావా అంటూ విచక్షణా రహితంగా కొట్టారని బాధితుడు కొత్తచెరువు పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు.

### తిరుపతి జనసేన అభ్యర్థిపై వైసీపీ నేతల దాడి

తిరుపతి: ఎన్డీఏ కూటమి తిరుపతి ఎమ్మెల్యే జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుపై వైసీపీ నేతలు దాడికి పాల్పడ్డారు. శనివారం నాడు నగరంలోని గిరిపురంలో శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రచారం చేస్తుండగా వైసీపీ నాయకులు పోటీగా ప్రచారం చేశారు. మాకు పోటీగా ప్రచారం చేస్తావా అంటూ ఎన్డీఏ కూటమి కార్యకర్తలపై వైసీపీ నేతలు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురు ఎన్డీఏ కూటమి కార్యకర్తలకు గాయాలయ్యాయి. ఈసీ అనుమతులతో ప్రచారం నిర్వహిస్తుండగా వైసీపీ నేతలు తమపై దాడి చేశారని ఆరణి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆరణి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

### ముగిసిన గులకరాయి నిందితుడి పోలీస్ కస్టడీ

విజయవాడ: సీఎం జగన్‌పై రాయి దాడి కేసులో నిందితుడి పోలీస్ కస్టడీ పూర్తయింది. కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతి ఇవ్వటంతో సతీష్‌ను సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు విచారించారు. నిందితుడు సతీష్ తరపు లాయర్ సలీం, తండ్రి దుర్గారావు సమక్షంలో విచారణ జరిగింది. విచారణలో నిందితుడు వెల్లడించిన సమాచారాన్ని పోలీసులు సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందించారు. కస్టడీ ముగియటంతో సతీష్‌ను విజయవాడ జైలుకు తరలించారు.

## పింఛన్ల కోసం వచ్చి ఒక్క ప్రాణం పోయినా

# సీఎస్‌దే బాధ్యత

అమరావతి (చైతన్యరథం): ఈ నెలలో పింఛన్ల పంపిణీ సందర్భంగా అవాంఛనీయ పరిణామాలు చోటుచేసుకున్న నేపథ్యంలో, మే నెలలో పింఛన్ల పంపిణీకి తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటూ ఎన్డీఏ కూటమి నేతలు శనివారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ నెలలో పింఛన్ల కోసం వచ్చిన పలువురు వృద్ధులు ఎండలకు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారని, మే నెలలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా అవ్వాతాతలకు ఇళ్లవద్దనే పింఛన్లు అందించాలని కోరారు. ఈసీ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని కోరారు. అయితే తమ విజ్ఞప్తికి సీఎస్ తగువిధంగా స్పందించలేదంటూ ఎన్డీఏ నేతలు సచివాలయంలో సీఎస్ ఛాంబర్ ముందు మెరుపు ధర్నా నిర్వహించారు. పింఛన్లను ఇంటి వద్దనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి, సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మే 1వ తేదీ వస్తోందని, రాష్ట్రంలో పింఛన్ల పంపిణీపై సహేతుక నిర్ణయం తీసుకోవాలన్నారు.



- ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలంటూ సచివాలయంలో ఎన్డీఏ నేతల ధర్నా
- మండుటెండల్లో వృద్ధులను తిప్పటం సరికాదని మండిపాటు
- సీఎస్‌ను కోరినా స్పందన లేదని ఆవేదన
- ఈసీ ఆదేశాలను సైతం సీఎస్ పట్టించుకోవటం లేదని విమర్శ

### సీఎస్ నిర్లక్ష్యవైఖరి: వర్ల రామయ్య

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లుగా రాక్షసపాలన సాగుతోందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ ఇంకా అదే కొనసాగుతోంది. మే 1వ తేదీనే రాష్ట్రంలోని వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలి. ఈసారి పించన్ల కోసం వచ్చి ఒక్క ప్రాణం కూడా పోవడానికి వీల్లేదు. ఇళ్లవద్దనే పింఛన్ల పంపిణీకి సరిపడా ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు. టీచర్స్ ఉన్నారు. సారా కొట్ల వద్ద ఉపాధ్యాయుల్ని కాపలా పెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం మీది. ఆ ఉపాధ్యాయుల్ని పెన్షన్ల పంపిణీకి ఉపయోగించలేరా అని అడిగితే సీఎస్ తెల్లముఖం వేశారు. ప్రభుత్వ ఉద్యోగుల జాబితా ఇచ్చాం. అయినప్పటికీ ఇళ్లవద్ద పింఛన్లు ఇవ్వలేమని సీఎస్ చెప్పారు. ఎలక్షన్ కమిషన్‌కు మేం సమాధానం చెప్పుకుంటామంటున్నారు. ఒక్క పెన్షన్ దారుడు కూడా ఇబ్బంది పడకూడదని చెబుతున్నా ఆయన వినే స్థితిలో లేరు. ఎవరి ప్రభావానికో గురైనట్లుగా ఆయన ముఖ కవళికలు కనబడ్డాయి. దీంలో మేం బయటకొచ్చి ధర్నా చేస్తుంటే మమ్మల్ని పోలీసులు లాగి పడేశారు. రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. పింఛనర్లతరఫున పోరాటం చేస్తున్నాం. సీఎస్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పింఛన్ల కోసం వచ్చి ఒక్క ప్రాణం పోయినా ముఖ్యమంత్రి జగన్, సీఎస్‌లే బాధ్యత వహించాలని వర్ల స్పష్టం చేశారు.

### దుర్మార్గపు ఆలోచనలు వద్దు: దేవినేని

ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మే నెలలో ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలంటూ ఎన్డీఏ కూటమి నేతలందరం కలిసి సీఎస్‌కు వినతి పత్రం సమర్పించామన్నారు. మార్చి చివరి వారంలో జగన్‌రెడ్డి సొంత కాంట్రాక్టర్లకు రూ.13వేల కోట్ల మేర బిల్లులు చెల్లించి ఖజానా ఖాళీ చేశారు. దీంతో పించన్ల పంపిణీకి అవసరమైన నిధులకు కొరత ఏర్పడింది. ఏప్రిల్ 3తేదీ సాయంత్రం వరకు సచివాలయాలకు డబ్బు చేరలేదు. దీంతో పించన్ల కోసం సచివాలయాల చుట్టూ తిరిగి దాదాపు 33 మంది వృద్ధులు చనిపోయారు. దీనిపై వైసీపీ శవ రాజకీయాలు చేసింది. అటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదు. మే 1వ తేదీ ఉదయం ఆరు గంటలకల్లా ప్రభుత్వ సిబ్బందితో ఇళ్లవద్దకే పింఛన్లు తీసుకెళ్లి లబ్ధిదారులకు అందించాలి. విలేజ్ సెక్రటరీలు,పంచాయతీ సెక్రటరీలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, సచివాలయాల ఉద్యోగులు నాలుగులక్షల మంది ఉన్నారు. ఒక్కొక్క ఉద్యోగి 20మందికి చొప్పున ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ ఇవ్వాలి. సీఎస్ జవహర్‌రెడ్డి దురుద్దేశపూర్వకంగా ఈ ప్రభుత్వానికి, వైసీపీకి లబ్ధి చేకూర్చేలా వ్యవహరిస్తున్నారు. ఆలోచిస్తాం, చూస్తాం, మాట్లాడుతాం అంటున్నారే తప్ప ఈసీ ఇచ్చిన ఆదేశాల్ని పాటించకుండా కాలయాపన చేస్తున్నారు. గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలు పునరావృతం అయితే సీఎస్ జవహర్‌రెడ్డి, సెర్ప్ సీఈఓ మురళీధర్‌రెడ్డి బాధ్యత వహించాలి. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి. ఇళ్లవద్దనే పింఛన్లు ఇప్పించేలా చూడాలి. ఈ విషయమై చంద్రబాబుకూడా ఈ నెల 24వ తేదీన సీఈసీకి లేఖ రాశారు. 26వ తేదీ రాత్రి ఈసీ నుంచి సీఎస్‌కు ఆదేశాలొచ్చాయి. అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నారు. మరిన్ని మరణాలు సంభవించాలని చూస్తున్నారు. మీ దుర్మార్గపు ఆలోచనలను పక్కన పెట్టాలని దేవినేని డిమాండ్ చేశారు.

### ఇంటివద్దనే పింఛన్ అందించాల్సిందే: లంకా దినకర్

రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ గత నెలలో ప్రభుత్వ ఉన్నతాధికారులు పొరపాటు, నిర్లక్ష్యం, దురుద్దేశం వల్ల 33 మంది వృద్ధులు పింఛన్ల కోసం ఎండలో సచివాలయాల చుట్టూ తిరిగి ప్రాణాలు కోల్పోయారన్నారు ఆ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ ఇంటి వద్దే ఇవ్వాలని ఎన్నికల సంఘం అనేకసార్లు ప్రభుత్వానికి చెప్పినా... ఈ విషయాన్ని అధికారులు పెడచెవిన పెట్టడం దుర్మార్గం. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్ అందించాలన్నారు. ఎన్నికల సంఘం స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చినా సీఎస్ ఎందుకు పట్టించుకోవడం లేదని దినకర్ నిలదీశారు.

### సీఎస్ వైఖరి సరికాదు: శివశంకర్

జనసేన నేత శివశంకర్ మాట్లాడుతూ ఇళ్లవద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని తాము చేసిన వినతిపై సీఎస్ సరిగా స్పందించలేదన్నారు. పింఛన్ల పంపిణీలో సీఎస్ జవహర్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈసీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, తిరిగి ఈసీకి లేఖలు రాయడం ఏమిటని ప్రశ్నించారు. సరిపడా ప్రభుత్వ సిబ్బంది ఉన్నందున ఇళ్లవద్దనే అవ్వాతాతలకు పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ఈ నెలలో జరిగిన దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

### ప్రజలు అర్థం చేసుకోవాలి: సూర్యనారాయణ రాజు

బీజేపీ నేత సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, ఇళ్లవద్దనే పింఛన్ల పంపిణీ చేయాలని కోరితే సీఎస్ నుంచి స్పందన లేదన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల కుట్రను ప్రజలు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఏ విధంగా పెన్షన్ ఇస్తున్నారో మే 1వ తేదీన ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలి. సీఎస్ మాత్రం ఆలోచిస్తాం, చూస్తామని చెబుతున్నారు. మాకు స్పష్టమైన హామీ కావాలి. జరగరాని ఘటనలు జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిల్లి మాణిక్యరావు, మన్నవ సుబ్బారావు, బుచ్చి రాంప్రసాద్, ఏవి రమణ, కోడూరు అఖిల్, పాతర్ల రమేష్, మన్నవ వంశీ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపై మడమ తిప్పిన జగన్‌రెడ్డి



- కొంచెమైనా కొత్తదనం లేని వైసీపీ మేనిఫెస్టో
- చేయగలిగినవే చెబుతున్నామంటూ చేతగాని మాటలు
- ఐదేళ్లలో పింఛన్ రూ.500 పెంచుతానంటూ అవ్వాతాతలకు షాక్
- ఉద్యోగాలు, ఉపాధి, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, ప్రత్యేక హోదా ఊసెత్తని వైనం
- టీడీపీ నేతలు అశోక్ బాబు, జీవీ రెడ్డి విమర్శ



అమరావతి(చైతన్యరథం): వైసీపీ మేనిఫెస్టో చూస్తే అభివృద్ధి చేయడం చేతగాదని సీఎం జగన్ రెడ్డి చేతులెత్తేసినట్లు స్పష్టంగా అర్థం అవుతోందని టీడీపీ నేతలు ఎమ్మెల్సీ అశోక్‌బాబు, జీవీ రెడ్డి అన్నారు. ఉద్యోగాలు, ఉపాధి, సాగునీటి ప్రాజెక్టు లు, అభివృద్ధి, పరిశ్రమలు, ప్రత్యేక హోదా ఊసే ఎత్తలేదన్నారు. జగన్‌రెడ్డి మేనిఫెస్టో కొత్తసీసాలో పాత సారాలా ఉందని విమర్శించారు. ఐదేళ్లలో పింఛన్లను కేవలం రూ.500 మాత్రమే పెంచుతా నని చెప్పి అవ్వాతాతలకు షాక్ ఇచ్చాడన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం వారు మీడియా సమావేశంలో మాట్లాడారు.

## తేలిపోయిన మేనిఫెస్టో: ఎమ్మెల్సీ అశోక్ బాబు

మేనిఫెస్టో పేరుతో జగన్‌రెడ్డి మరోసారి జనాన్ని మోసం చేస్తున్నాడని ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. 2019 అంకెను, 2024గా మర్చి చేయ గలిగినవే చెబుతానంటూ చేతకాని మాటలు మాట్లాడుతున్నాడు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల ముందు జగన్ మేనిఫెస్టో తేలిపోయింది. అవ్వా తాతలకు జగన్ రెడ్డి మేనిఫెస్టోతోనే షాక్ ఇచ్చాడు. మరో నాలుగేళ్లపాటు నెలకు రూ.3000 మాత్రమే పింఛన్ ఇస్తానని చెబుతున్నాడు. 2028లో రూ.250 మాత్రమే పెంచుతానన్నాడు. మరోవైపు అధికారం వచ్చిన వెంటనే అవ్వాతాతలకు రూ.4000 వేలు ఇస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారని అశోక్‌బాబు చెప్పారు.

2019లో మద్య నిషేధం చేస్తే గాని ఓటు అడగనని చెప్పిన జగన్ రెడ్డి 2024 మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం ఊసెత్తలేదు. నాడు 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా సాధిస్తామని డంబాలు పలికిన జగన్ రెడ్డి నేడు మేనిఫెస్టోలో ప్రత్యేక హోదా మాటే పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలో పోలవరాన్ని పూర్తి చేస్తానన్న జగన్‌రెడ్డి దాన్ని గోదాట్లో ముంచేసి ఈ మేనిఫెస్టోలో అసలు పోలవరం గురించి ప్రస్తావించలేదు. ఉద్యోగ ఉపాధి కల్పనపై కాకి లెక్కలు చెబుతూ.. రాష్ట్రంలో అందరికీ మంచి జరిగిందంటూ పచ్చి అబద్ధాలు చెప్పాడు. కాపు నేస్తం నగదు జమ చేయకుండానే పెంపు అంటూ కాపులను మోసం చేస్తున్నాడు. సామాజిక భద్రత పేరుతో జిమ్మిక్కులు చేస్తూ.. 2019 మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశానంటూ గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. జగన్‌రెడ్డి మేని ఫెస్టోను చూసి వైసీపీ శ్రేణులే తిట్టుకునే పరిస్థితి వచ్చిందని అశోక్‌బాబు అన్నారు.

## హామీలు మరిచి అబద్ధాలు: జీవీ రెడ్డి

టీడీపీ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి మాట్లాడు తూ ఇప్పుడున్న రాష్ట్ర బడ్జెట్ రూ.2.20 లక్షల కోట్లు కాగా.. రానున్న ఐదేళ్లలో రూ.4 లక్షల కోట్ల కు పెరిగే అవకాశం ఉంది.. అయినా పాత హామీ లనే కొనసాగిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. సంక్షేమానికి ఇప్పుడిస్తున్నంతే ఇస్తామని మేనిఫెస్టో లో చెప్పడం చూస్తే చేతకాక జగన్‌రెడ్డి చేతులెత్తేశాడని పూర్తిగా అర్థం అవుతోందన్నారు.

2014-2019లో జగన్‌రెడ్డి రైతులకు ఇచ్చింది 37,500 మాత్రమే. అదే టీడీపీ హయాంలో సగ టున ఒక్క రైతుకు రూ.75వేల వరకు రుణ మాఫీ జరిగింది. అదే 2019 బడ్జెట్ ప్రకారం తీసుకుంటే లక్ష వరకు రుణమాఫీ జరిగినట్లే. రైతుభరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతా మని జగన్ మేనిఫెస్టోలో చెప్పారు. అది కూడా కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి. అన్నదాత పథకం ద్వారా రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని టీడీపీ ఇప్పటికే ప్రకటించిందని జీవీరెడ్డి గుర్తు చేశారు.

మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమా నమని చెబుతూ ఆ పవిత్ర గ్రంథాలను జగన్‌రెడ్డి అపవిత్రం చేశాడు. మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై మాట తప్పాడు. కరెంటు ఛార్జీలు తగ్గిస్తానన్న హామీపై మడమ తిప్పాడు. ఇసుక, పెట్రోల్, డీజిల్ ధరలు నియంత్రిస్తానన్న హామీని గాలికొదిలేశాడు. 25 లక్షల ఇళ్ళు నిర్మిస్తానని పేదలను వంచించాడు. అంగన్వాడీ, ఆశా, హోంగార్డుల జీతాలు తెలంగాణకన్నా రూ.1000 అదనంగా పెంచుతానని మోసగిం చాడు. మెగా డీఎస్సీపై మాట తప్పాడు. అధికారం లోకి వచ్చిన నెలకే సీపీఎస్ రద్దు అని, ఐదేళ్ల పదవీకాలం పూర్తయినా చేయలేదు. ఇలా 85 శాతం హామీల అమలుపై మాట తప్పి, మడమ తిప్పి పైగా 99శాతానికి పైగా హామీలు అమలు చేశానని అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు. జగన్ రెడ్డికి ఓటమి ఖాయం అయిందని ఆయన మేని ఫెస్టోనే చెబుతోందని జీవీ రెడ్డి ఎద్దేవా చేశారు.

టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.68 వేల కోట్లు ఖర్చు చేస్తే. జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.30 వేల కోట్లు మాత్రమే. నాడు చంద్రబాబు ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 5.13 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించింది. టీడీపీ ప్రభుత్వంలో 10 వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు నిర్మించారు. ఈ విధంగా అటు సంక్షేమం, ఇటు అభివృద్ధిలో చంద్రబాబు ప్రభుత్వం జగన్ కన్నా ఎంతో ఎక్కువ చేసిందనేది నిజం. జనాలను మోసం చేస్తున్న జగన్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని జీవీ రెడ్డి పిలుపు ఇచ్చారు.

# ఇంటి వద్దనే పింఛన్లు ఇచ్చేలా చూడాలి

### - రాష్ట్ర గవర్నర్‌కు ఎన్డీఏ కూటమి నేతల వినతి



అమరావతి(చైతన్యరథం): ఈ నెల మొదటి వారంలో పింఛన్ల పంపిణీలో జరిగిన దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఎన్డీఏ కూటమి నేతలు కోరారు. శనివారం విజయవాడ రాజ్‌భవన్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య నేతృత్వంలో ఎన్డీఏ కూటమి నేతలు రాష్ట్ర గవర్నర్‌ను కలిశారు. ఇళ్ల వద్దకే వెళ్ళి ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్ పంపిణీ చేసే అవకాశమున్నా సీఎం జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూరాలనే దురుద్దేశంతో సీఎస్ జవహర్‌రెడ్డి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటు న్నారని ఫిర్యాదు చేశారు.

అనంతరం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను, ప్రభుత్వ బడుల ఉపాధ్యాయులను, సెర్ప్ లో ఉన్న లక్షలాది మంది ఉద్యోగులతో పింఛన్లను ఇంటివద్దనే పంపిణీ చేయవచ్చునన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అలా చేయదు. వారికి కావా ల్సింది వృద్ధుల మరణాలు, తద్వారా రాజ కీయ లబ్ధి పొందడం. జగన్‌రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూ ర్చడం కోసం తంటాలు పడుతున్న సీఎస్ జవహర్ రెడ్డి తీరును మేము తప్పుబడుతున్నాం. జగన్‌రెడ్డి పన్నిన కుట్రను గవర్నర్‌కు వివరించాం. వృద్ధులు పడుతున్న ఇబ్బందులను గవర్నర్‌కు తెలియజేశామన్నారు.

జనసేన ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రానికి రాజ్యాంగ రక్షకుడైన గవర్నర్‌కు ప్రభుత్వ లోపభూయిష్ట విధా నాలను సవివరంగా వివరించామన్నారు. ఈ విషయంపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని గవర్నర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

రాష్ట్ర బీజేపీ అధికార ప్రతనిధి లంకా దినకర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణ యాల కారణంగా ఈ నెలలో పింఛన్ల కోసం ఎండ ల్లో తిరిగి 33మంది వృద్ధులు మరణించిన విష యాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. జగన్ రెడ్డి ఇకనైనా శవ రాజకీయాలు ఆపాలన్నారు.

గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు వి.నారాయణ రాజు, జనసేన మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస రావు, టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు, టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కోదూరి అఖిల్, తదితరులు ఉన్నారు.

### లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలి

# పింఛన్ల పంపిణీపై ఈసీ కీలక ఆదేశాలు

- వాలంటీర్లకు ప్రత్యామ్నాయంగా శాశ్వత ఉద్యోగులను వినియోగించుకోవాలి
- మార్చి 30న జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలి

అమరావతి: పింఛన్ దారులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పెన్షన్లను అందించాలని ఏపీ ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించింది. పింఛన్ సహా, నగదు బదిలీ పథకాలకు సంబంధించి మార్చి 30న జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని సూచించింది. తమ మార్గదర్శకాలను వాస్తవిక దృష్టితో ఆలోచించి అమలు చేయాలని సీఎస్ జవహర్ రెడ్డికి స్పష్టం చేసింది.

పెన్షన్ల పంపిణీకి శాశ్వత ఉద్యోగులను మాత్రమే వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇంటింటికీ పెన్షన్లను పంపిణీ చేసేందుకు వాలంటీర్లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించు కోవాలని ఆదేశించింది. పింఛన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై చాలా ఫిర్యాదులు వచ్చాయని తెలిపింది. లబ్ధిదారులు కూడా చాలా ఇబ్బందులకు గురైనట్టు తన దృష్టికి వచ్చిందని వెల్లడిం చింది. శాశ్వత ఉద్యోగులు, ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయవచ్చని గత మార్గదర్శకాల్లోనే సూచించామని తెలిపింది. లబ్ధిదారులకు అసౌకర్యం కలుగకుండా, ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు ఈసీ సూచించింది.

చైతన్యరథం

# నుదుటిపై బ్యాండేజ్ తీసేసిన జగన్

## గాయం ఆనవాళ్లు లేవంటూ లోకేష్ వ్యంగ్యం

## సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్



అమరావతి (చైతన్యరథం): విజయవాడలో గులక రాయి సంఘటన నుంచి ఏపీ సీఎం జగన్ నుదుటిపై బ్యాండేజీతో దర్శనమిస్తున్నారు. అయితే ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా సీఎం జగన్ నుదుటన బ్యాండేజి లేకుండా కనిపించారు. దీనిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు.

"ప్రజల ట్రోలింగ్ దెబ్బకు బ్యాండేజ్ మాయం... జూమ్ చేసి చూస్తే దెబ్బ మటుమాయం" అంటూ ఎద్దేవా చేశారు. ఈ మేరకు సీఎం జగన్ క్లోజప్ ఫొటోలను కూడా లోకేశ్ పంచుకున్నారు.

సీఎం జగన్‌పై ఏప్రిల్ 13 రాత్రి విజయవాడ సింగ్‌నగర్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి రాయి విసిరారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనలో సీఎం జగన్ నుదుటిపై ఎడమవైపున గాయం కాగా, అదే రాయి పక్కనే ఉన్న మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావుకు కూడా తగిలి కంటికి గాయమైనట్లు చెబుతున్నారు. తగిలింది చిన్న గాయమే అయినా.. దాని కోసం ఆసుపత్రికి వెళ్లి పెద్ద సర్జరీ జరిగినట్లు ఆసుపత్రి నుంచి ఫొటోలు రిలీజ్ చేయడం.. దాదాపు రెండువారాలు పాటు జగన్ బ్యాండేజీలతో కనిపించడం.. రోజు రోజుకూ బ్యాండేజ్ సైజ్ పెరగడం పట్ల సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. రోజు రోజుకూ బ్యాండేజ్ సైజ్ పెరగడం పట్ల సోషల్ మీడియాలో సెటైర్లు కూడా వేశారు. ఎన్నికలు అయ్యే వరకు జగన్ బ్యాండేజీ తీయడనే కౌంటర్లు కూడా పడ్డాయి. మరోవైపు ఇలా గాయానికి గాలి తగలనీయకుండా బ్యాండేజ్ కొనసాగిస్తే గాయం మానదని.. సెప్టిక్ అవుతుందని డాక్టర్ అయిన జగన్ సోదరి సునీత కౌంటర్ కూడా వేయడం తెలిసిందే. ఐతే తన గాయం, బ్యాండేజీ విషయంలో సానుభూతి రాకపోగా ఈ వ్యవహారం బూమరాంగ్ అవుతోందన్న ఫీడ్ బ్యాక్ జగన్‌కు చేరిందో ఏమో.. ఆయన బ్యాండేజీ తీసేశారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆయన బ్యాండేజీ లేకుండా కనిపించారు.ఐతే బ్యాండేజీ తీసేశాక గాయం ఆనవాళ్లు కూడా కనిపించకపోవటం గమనార్హం.

జగన్ మీద హత్యాయత్నం జరిగిపోయినట్లు.. గాయానికి కుట్లు కూడా వేసినట్లు పోలీసులు, వైసీపీ నేతలు చెప్పారుకానీ.. ఇప్పుడు చూస్తే చిన్న గీత కూడా అక్కడ కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గాయం ఎప్పుడో మానిపోయినట్లు కనిపిస్తున్నా.. జగన్ పెద్ద పెద్ద బ్యాండేజీలు వేసుకుని ఎందుకు కనిపించారన్నది అర్థం కాని విషయం. అసలక్కడే దెబ్బే తగలనట్లుగా కనిపిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

జగన్‌కు జరిగింది స్వల్ప గాయమేనని వైసీపీ నేతలు బహిరంగంగా చెప్పినా బ్యాండేజ్ తోనే రెండు వారాలపాటు జగన్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం పెద్ద చర్చకు దారితీసింది. ఇటీవలి చోటుచేసుకున్న ఘటనను కోడికత్తి డ్రామా2 అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ వచ్చాయి. ఇంకెన్ని రోజులు ఈ బ్యాండేజ్ పాలిటిక్స్ అంటూ మీమ్స్ వైరల్ అయ్యాయి. సానుభూతి కోసమే బ్యాండేజ్ డ్రామా కొనసాగుతుందా..అని జగన్ బస్సుయాత్ర జరిగిన ప్రాంతాల్లో విస్తృత చర్చ జరిగింది. ఈవిషయం వైసీపీ పెద్దల దృష్టికి చేరిందేమో కానీ, వైసీపీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా జగన్ బ్యాండేజ్ లేకుండా కనిపించడంతో ప్రజల ట్రోలింగ్ దెబ్బకు జగన్ కట్టును తీసేశారని సెటైర్లు వేస్తున్నారు.

నిజానికి గులక రాయి దెబ్బకి చిన్న గాయమే అయినందున మర్నాడే బ్యాండేజ్ తీసేసేవారే కానీ దానిని హత్యా ప్రయత్నంగా చెప్పినందున అది నిజమని నమ్మించేందుకు ఇన్ని రోజులు బ్యాండేజ్ అంటించుకుని తిరిగారని విమర్శలు వస్తున్నాయి. ఒకవేళ 'గులక రాయితో హత్యాయత్నం' అనే డ్రామాతో వైసీపీకి రాజకీయ మైలేజ్ వస్తున్నట్లయితే నేటికీ ఆ పార్టీ నేతలు, వారి మీడియా దానినే హైలైట్ చేస్తుండేవారు. కానీ ఇప్పుడు ఎవరూ మాట్లాడటం లేదు. వారి ఆత్మసాక్షి కూడా 'గులకరాయితో కొత్త కథలు' వండి వడ్డించడం మానేసింది. ఏమైందో ఏమో జగన్ హటాత్తుగా నుదుటిన బ్యాండేజ్ తీసేశారంటే ఆయన కూడా 'గులక రాయితో హత్యా ప్రయత్నం' డ్రామా బెడిసికొట్టిందని అంగీకరిస్తున్నట్లే భావించవచ్చు.

## డ్రైవర్ లోపల ఉండగానే టీడీపీ ప్రచార వాహనానికి నిప్పు

### - పీలేరులో వైసీపీ మూకల దుశ్చర్య



వాల్మీకిపురం: అన్నమయ్య జిల్లాలో వైసీపీ మూకలు దాష్టీకానికి పాల్ప డ్డారు. పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం విట్టలం వద్ద టీడీపీ ప్రచారవాహనంపై వైసీపీ దుండగులు పెట్రోల్‌పోసి నిప్పు పెట్టారు. వాహనంలో డ్రైవర్ ఉండగానే దుండగులు నిప్పు పెట్టి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో వాహనం పూర్తిగా దగ్ధమైంది. శనివారం ఉదయం నంబర్ ప్లేట్‌లేని ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ప్రచార రథంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు అతడిని ఆసుపత్రికి తర లించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు.. దాదాపు 2కిమీ. మేర వాహనాలు నిలిచిపోవడంతో స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు. స్థానిక సీఐ పులిశేఖర్ టీడీపీ శ్రేణులకు సర్ది చెప్పి నిందితులను పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## ఓటమి భయంతో తప్పు మీద తప్పు చేస్తున్న జగన్

### టీడీపీ ప్రచార వాహనం దగ్ధంపై మండిపడ్డ లోకేష్



అమరావతి (చైతన్యరథం): దారుణ పరాజయం తప్పదనే భయంతో జగన్‌రెడ్డి తప్పు మీద తప్పు చేస్తున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం విట్టలం వద్ద టీడీపీ ప్రచార వాహనానికి నిప్పు పెట్టడం వైకాపా దుర్మార్గాలకు పరాకాష్ట అన్నారు. వాహనంలో డ్రైవర్ ఉండగానే పెట్రోల్ పోసి నిప్పంటించిన వైసీపీ మూకల రాక్షసత్వం సభ్యసమాజానికే సిగ్గుచేటు. ఐదేళ్ల పాటు యథేచ్ఛగా అరాచకాలకు పాల్పడ్డావు.. అధికారం కోల్పోయే ముందైనా పశ్చాత్తాపం లేదా? జగన్ నువ్వు చేసిన ప్రతి నేరం, ప్రతి ఘోరానికి చట్టం ముందు దోషిగా నిలబడక తప్పదని లోకేష్ స్పష్టం చేశారు.

## లోకేష్ సమక్షంలో టీడీపీలోకి గుంటూరు నేతలు

### గల్లా మాధవి ఆధ్వర్యాన పశ్చిమలో భారీగా చేరికలు!





అమరావతి(చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు యువనేత నారా లోకేష్ సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి, గుంటూరు పశ్చిమ పరిశీలకులు మల్లెల రాజేష్‌నాయుడు, సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య అధ్వర్యాన 60మంది పార్టీలో చేరగా, వారికి యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అయిదేళ్ల జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున నాయకులు తరలివచ్చి టీడీపీలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నేతృత్వంలో పని చేయడానికి కలిసివచ్చే వారందరికీ పార్టీద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వస్తున్న నేతలు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని, వారందరికీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో తేలుకుట్ల హనుమాయమ్మ (19వ డివిజన్ కార్పొరేటర్), సాదు ఉమామహేశ్వరి (23వ డివిజన్ కార్పొరేటర్), వైసీపీ జిల్లా మైనారిటీ నాయకులు ఎస్‌కే మహబూబ్ బాషా (టెంట్ హౌస్ బాబు), ఎస్‌కే బాషా(19వ డివిజన్ వైసీపీ అధ్యక్షుడు), సాదు రాజేష్, తేలుకుట్ల యోగేశ్వరరావు,సమీర్ బాషా, అరవింద్, ఫిరోజ్, శ్రీరాములు, మణికంఠారెడ్డి, సిరా నాగతేజ, అజీజ్, ఒంగోలు శ్రీను, మహమ్మద్ దాదా కరీమ్, వెంకటేశ్వర్లు, తుమ్మల నాగేశ్వరరావు, షేక్ సుభాని, సుబ్బారెడ్డి, షేక్ రసూల్, అడకా వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

## అది మేనిఫెస్టో కాదు... జగన్ రాజీనామా లేఖ!

### - యువనేత లోకేష్ ఎద్దేవా

మంగళగిరి(చైతన్యరథం): జగన్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో చూస్తుంటే ఎన్నికలకు ముందే సమర్పించిన రాజీనామా లేఖలా ఉందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ... 200 రూపాయల పింఛన్‌ను చంద్రబాబునాయుడు రూ.2వేలు చేస్తే, జగన్ అయిదేళ్లలో రూ.500 పెంచుతానని మేనిఫెస్టోలో ప్రకటించడం ఆయన దివాలాకోరు తనానికి నిదర్శనమన్నారు. ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం చేసినట్లు వైసీపీ మ్యానిఫెస్టో స్పష్టం చేస్తోంది. రాబోయే ఎన్నికల్లో వచ్చేది కూటమి ప్రభుత్వమే...అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3వేల పింఛన్‌ను రూ. 4వేలకు పెంచుతాం.

పింఛన్ సొమ్మును వాలంటీర్ల ద్వారా అవ్వాతాతల ఇళ్లకు వెళ్లి అందించే బాధ్యత తీసుకుంటాం. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

# విశాఖ రైల్వేజోన్‌పై బొత్స అబద్ధాలు

## మండిపడ్డ కూటమి నేతలు



- రైల్వేజోన్‌కు కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్రం భూమి కేటాయించలేదు
- రూ.106 కోట్ల నిధులు నిరుపయోగం
- విమర్శలకు జడిసి నాలుగేళ్లకు ముడసర్లోవ ముంపు ప్రాంతంలో భూమి కేటాయింపు
- ముంపు ప్రాంతంలో భవనాలు కట్టడం సాధ్యం కాదన్న కేంద్రమంత్రి
- జాప్యానికి కేంద్రానిదే బాధ్యతంటూ మరోసారి ప్రజలను మోసగించే యత్నం

అమరావతి(చైతన్యరథం): విశాఖ రైల్వేజోన్ ఆలస్యానికి కేంద్రమే కారణమంటూ రాష్ట్ర ప్రజల ను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, మంత్రి బొత్స సత్య నారాయణ మోసం చేస్తూ అబద్ధాలు, అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఎన్డీఏ కూటమి నేతలు మండి పడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం కూటమి నేతలు మీడి యా సమావేశంలో మాట్లాడారు.

**మంత్రి బొత్స నోట అబద్ధాలు: లంకా దినకర్**

రైల్వే జోన్ విశాఖకు రావాలనే చిత్తశుద్ధి జగన్ రెడ్డి,వైసీపీకి లేదని బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసమే వాస్తవాలను పక్కదారి పట్టిస్తున్నారు. అందులో భాగంగానే అసత్యాలను అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఏపీ పర్యటనలోభాగంగా రాష్ట్రంలో జరుగుతున్న దుర్మా ర్గాలను కళ్లకు కట్టినట్లు చెప్పారు. దాన్ని జగన్‌రెడ్డి, జే గ్యాంగ్ జీర్ణించుకోలేకపోతోంది. వాస్తవాలను అణచిపెట్టడంలో వైసీపీ నేతలు సిద్ధహస్తులు. అవి నీతి కూపంలో మునిగిపోయి ప్రభుత్వ సొమ్ములు పోతే ఏం చేస్తామన్న అసమర్థ మంత్రి బొత్స... ఇలాంటి అసమర్థ మంత్రికి కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను విమర్శించే స్థాయి లేదు. విశాఖలోని బీఆర్టీఎస్ రహదారి కోసం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర నుండి రైల్వేస్టేషన్ దగ్గరకు ఉన్న రైల్వే భూములు తీసుకుని ప్రత్యామ్నాయంగా ముడసర్లోవ రిజర్వా యర్ వద్ద 52ఎకరాల 20 సెంట్ల భూమి(ముంపు భూమి) ఇచ్చి దాన్ని రైల్వే జోన్ కోసం ఇచ్చినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారు. అయితే ఆ భూమి చుట్టూ 800ఎకరాల్లో ఎటువంటి భవన నిర్మాణా లు చేపట్టకూడదని ఈ జగన్‌రెడ్డికి,ఆయన మంత్రి వర్గంలో ఉన్న బొత్సకు తెలియదా? 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విశాఖ రైల్వే జోన్ కు అవసరమైన భూమిని ఇవ్వడంలో 2023 డిసెంబర్ వరకు తాత్సారం చేసిన మాట వాస్తవం. రైల్వేశాఖ అనేక సార్లు విశాఖ రైల్వే జోన్ కు భూమిని అడిగినా భూమి ఇవ్వకుండా మరో వైపు కేంద్రం రైల్వే జోన్ ఏర్పాటు చేయకుండా ఆలస్యం చేస్తుందని వైసీపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు. 2020 -21 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు రూ. 106 కోట్లను కేటాయించింది. రైల్వే జోన్‌కు జగన్ రెడ్డి భూమి కేటాయించక పోవడంతో ఆ నిధులు మురిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం పదేపదే అడగ్గా... చివరికి 2023లో భూమిని కేటాయించారు. కాని ఆ భూమిని బదలాయించ డంలో కూడా తాత్సారం చేశారు. దీనిపై విమర్శలు వస్తుండటంతో హడావిడిగా భూమిని కేటాయిస్తూ ఇప్పటి కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్‌కి విశాఖలో కొన్ని రెవెన్యూ పత్రాలను అందించారు. ఇప్పుడు ఆ పత్రాలను చూపించి బొత్స ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారు. వాస్తవానికి ముడసర్లోవ లో కేటాయించిన భూమి ముంపు ప్రాంతం. అక్కడ భవన నిర్మాణాలు చేయడానికి వీలు పడదు. ముడసర్లోవ ముంపు ప్రాంతంలో ఇచ్చిన భూమిలో భవన నిర్మాణాలు వీలు పడదని గతంలో రాజ్యసభలో టీడీపీ ఎంపీ కనకమేడల అడిగిన ప్రశ్నకు సాక్షాత్తు రైల్వే శాఖ మంత్రి సమధానం చెప్పారు. ముంపు ప్రాంతంలోని భూమిని చూపి రైల్వే జోన్ కు భూమి ఇచ్చామని చెప్పడం ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరి మనోభావాలను దెబ్బతీయడమే అవుతుందని దినకర్ దుయ్యబట్టారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధి పట్టని జగన్, బొత్స: పిల్లి మాణిక్యరావు**

విభజన చట్టంతో ఏపీ అభివృద్ధి చెందుతుందని 2014కి ముందు కాంగ్రెస్ పార్టీ అనేక మాటలు చెప్పిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. వాటిలో భాగంగా ఏపీకి రైల్వే జోన్ ఇచ్చామని, రైల్వే జోన్ తో ఏపీలో రవాణా వ్యవస్థ అభివృద్ధి చెంది అనేక ఉద్యోగ అవకాశాలు వస్తాయని నమ్మబలికారు. 2014 కు మందు మంత్రి బొత్స సత్యనారాయణ భారీ పరిశ్రమలు, పంచాయతీ, రవాణా, మర్కెటింగ్ శాఖా మంత్రిగా ఉన్నారు. రైల్వే జోన్ పట్ల బొత్సకు చిత్తశుద్ధి ఉంటే విభజన చట్టం తయారు చేసేటప్పుడే ఎటువంటి అవరోధాలు లేకుండా విశాఖలోనే రైల్వే జోన్ ఏర్పాటుకు కృషి చేసేవారు. 2014 ముందు రాష్ట్రమంత్రిగా ఉన్న బొత్స విభజన చట్టం రూపకల్పనలో ఎందుకు స్పష్టమైన విధి విధానాలను రూపొందించలేకపోయారు. విభజన సమయంలో జగన్ రెడ్డి కూడా పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నారు. విశాఖ రైల్వే జోన్‌కు సంబంధించి ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆనాడు ఎంపీగా ఉన్న జగన్ రెడ్డిపై లేదా ? ఈ ప్రశ్నలకు జవాబు చెప్పకుండా ఇంకా కేంద్రం రైల్వే జోన్ ఏర్పాటు చేయటం లేదంటూ జగన్ రెడ్డి అసత్య ప్రచారాలు చేయడం ఎంత వరకు సమంజసం. విశాఖలోనే రైల్వే జోన్ అనేది ఎక్కడ కూడా కేంద్రం విభజన చట్టంలో పెట్టలేదు. ఏపీకి రైల్వే జోన్ ఇస్తాం మీకు అనుకూలమైన చోట పెట్టుకోవచ్చుమని మాత్రమే విభజన చట్టంలో పేర్కొన్నారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రాన్ని వేగవంతంగా అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్టులు తీసుకువచ్చారు. అందులో భాగంగా నీటి వనరులు బాగా ఉన్న అమరావతిలో రాజధాని ఏర్పాటు చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కేంద్రంతో, ప్రతిపక్షాలతో చర్చించాక అందరి నిర్ణయంతో రాజధాని నిర్మాణం చేపట్టారు. దాన్ని ఈ జగన్ రెడ్డి మంట కలిపాడు. పోలవరం పూర్తయితే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీరు అందించి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయవచ్చని వేగవంతంగా పోలవరం నిర్మాణానికి చంద్రబాబు పూనుకున్నారు. జగన్ రెడ్డి వచ్చాక విధ్వంసకర నిర్ణయాలతో పోలవరాన్ని గోదావరిలో కలిపేశాడు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష అయిన రైల్వేజోన్ కోసం చంద్రబాబు అనేక సార్లు కేంద్రం చుట్టూ తిరిగి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు కు 2019 ఫిబ్రవరిలో ప్రధాని మోదీతో ప్రకటన చేయించారు. రైల్వే జోన్ కోసం వైసీపీ ఏ ప్రయత్నం చేయలేదు. దానిపై ఏ రోజు మాట్లాడలేదు. రైల్వే జోన్ కోసం కేటాయించిన నిధులు కూడా వాడుకోకుండా మురిగిపోయేలా చేశాడు. విశాఖకు రైల్వే జోన్ రావడం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అవ్వడం జగన్ రెడ్డి, బొత్సకు ససేమిరా ఇష్టం లేదు. బొత్స తప్పుడు ప్రకటనలు చేయడం తప్పించి, ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదు. ఉత్తరాంధ్ర ప్రజలు దీన్ని గుర్తు పెట్టుకుని బొత్సకు, జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని మాణిక్యరావు పిలుపు ఇచ్చారు.

**ఎన్డీఏతోనే రైల్వేజోన్ సాధ్యం: గౌతమ్**

రైల్వేజోన్ పై పదే పదే అబద్ధాలు చెబుతూ జనాలను జగన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ మోసం చేస్తున్నారని జనసేన అధికార ప్రతినిధి గౌతమ్ విమర్శించారు. జోన్ ఏర్పాటు ఇష్టం లేక విశాఖ రైల్వే జోన్‌కు ముంపుప్రాంతంలో స్థలం కేటాయించి. రైల్వే జోన్‌కు స్థలం ఇచ్చామంటూ మోసం చేస్తున్నారు. విశాఖలో రైల్వేజోన్‌కు కేటాయించడానికి ఎక్కడా భూములు లేవా... అన్నీ వైసీపీ నేతలు దోచేశారా? ఉత్తరాంధ్ర ప్రజలు అభివృద్ధి చెందితే అక్కడ వైసీపీ నేతల ఆగడాలు చెల్లవు. అందుకే ఉత్తరాంధ్రను వైసీపీ నేతలు అభివృద్ధికి దూరంగా ఉంచాలని చూస్తున్నారు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు అయ్యి ఉంటే ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెంది ఉండేది. ఉత్తరాంధ్ర యువతకు ఎన్నో ఉద్యోగాలు వచ్చి ఉండేవి. కావాలనే జగన్ రెడ్డి రైల్వే జోను అడ్డుకున్నారు. ఉత్తరాంధ్ర వినాశకారి ఈ జగన్ రెడ్డి. ఇలాంటి విధ్వంసకర వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి. కూటమి ప్రభుత్వంలోనే విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు సాధ్యం అవుతుంది. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది. కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించి ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని గౌతమ్ కోరారు.



# చంద్రబాబు సూపర్ సిక్స్ దెబ్బకు జగన్ మేనిఫెస్టో వెలవెల

## - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ

అమరావతి: తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల దెబ్బకు జగన్ విడుదల చేసిన వైసీపీ మేనిఫెస్టో నిలవలేకపోయిందని, గతంలో చెప్పిన అబద్ధాలే జగన్ మళ్లీ ఇప్పుడు కూడా చెప్పారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అబద్ధాలేనన్నారు.

ప్రజల్ని మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నించారన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేశాకే తాను ఓట్లు అడుగుతానని జగన్ చెప్పిన మాటలు నీటి మూటలేనని రమేష్ విమర్శించారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగ యువతను మోసం చేసి మొండిచేయి చూపించారన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపు ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేస్తామంటూ ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు, వైసీపీ మేనిఫెస్టో లో 99.5 శాతం అమలు చేశానని జగన్ పచ్చి అబద్ధాలు చెప్పడాన్ని రమేష్ తీవ్రంగా ఖండించారు. పింఛన్ల పంపిణీ పై జగన్ నీచ రాజకీయాలు మానుకోవాలన్నారు. మే ఒకటవ తేదీ నుంచి ఇంటి వద్దనే పేదలకు పింఛన్ పంపిణీ చేయాలని శనివారం ఎన్డీఏ కూటమి బృందం సీఎస్ జవహర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించినట్టు రమేష్ తెలిపారు.

# వైసీపీ మేనిఫెస్టో మరో జిమ్మిక్కు

- జగన్ మాయమాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరు
- టీడీపీ సూపర్ సిక్స్ పథకాలే బెస్ట్
- గుడ్లూరు మండలంలో ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం



కందుకూరు (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ సూపర్ సిక్స్ పథకాల ముందు జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో తేలిపోయిందని కందుకూరు నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గతంలో ఎన్నో హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటికి మసిపూసి మారేడు కాయ చేసేలా మేనిఫెస్టో ఉందని, ప్రజలు ఎవరు నమ్మే స్థితిలో లేరని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడ్లూరు మండలంలోని దప్పళంపాడు, మొగుళ్లూరు, చినలాటరపి పంచాయతీల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ... టీడీపీ మినీ మేనిఫెస్టో పట్ల ప్రజాస్పందన చూసి జగన్‌కు మతిపోయినట్లు కనిపిస్తోందని, అందుకే ప్రజలను మాయ చేసేందుకు కొత్త జిమ్మిక్కులతో ముందుకు వచ్చారని విమర్శించారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సంపూర్ణ మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, మెగా జాబ్ క్యాలెండర్, పోలవరం పూర్తి... లాంటి ఎన్నో హామీలను నెరవేర్చలేదని, మేనిఫెస్టో విడుదల సందర్భంగా వాటి గురించి కనీసం ప్రస్తావించే ధైర్యం చేయలేదని అన్నారు. ఇచ్చిన హామీల గురించి ఐదేళ్లు మరిచిపోయి, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి, రాష్ట్రాన్ని నాశనం చేసిన విషయాన్ని ప్రజలు అంత తేలిగ్గా మరిచిపోలేరన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చినలాటరిపి వద్ద హార్టికల్చర్ కాలేజీ మంజూరు చేసి రెండు వందల ఎకరాలు కేటాయించిన విషయాన్ని నాగేశ్వరరావు గుర్తు చేశారు. ఈ ఐదేళ్ల వైసిపి పాలనలో కాలేజీ గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కాలేజీ సొంత భవనాల కోసం 30 కోట్లు మంజూరు చేస్తున్నట్లు గతంలో ప్రకటించారని, ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం దారుణం అన్నారు. రాబోయే తమ ప్రభుత్వంలో కాలేజీకి శాశ్వత భవనాలు నిర్మించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పుటేరు ద్వారా వృథాగా పోతున్న నీటిని, ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటలకు మళ్లించి సాగునీటి సమస్యను తీరుస్తానని నాగేశ్వరరావు తెలిపారు. ఇంకా రెవెన్యూ, తాగునీటి సమస్యలు, ఇళ్ల పట్టాలు, పక్కా ఇళ్ల మంజూరు, స్మశానాల అభివృద్ధి, లింకు రోడ్ల నిర్మాణం... తదితర అంశాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. మేము సైతం-మన రాష్ట్రంకోసం అంటూ కందుకూరు నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ అధ్వర్యంలో దప్పళంపాడులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెషనల్స్ విత్ సీబీఎన్ పోస్టర్లను ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

## కనకదుర్గ ఆలయం, టీటీడీ అక్రమాలపై ఎంక్వైయిరీ చేయిస్తాం

- టీడీపీ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- వెస్ట్ నియోజకవర్గ బ్రాహ్మణులతో ఆత్మీయ సదస్సు



విజయవాడ (చైతన్యరథం) : జగన్ ప్రభుత్వంలో దేవదాయశాఖ మంత్రిగా పనిచేసిన విజయవాడ వ్యక్తి దుర్గ గుడిలో చాలా అక్రమాలకు పాల్పడ్డాదని.. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా చాలా దారుణాలు దోపిడి జరుగుతోందని అధికారంలోకి వచ్చాక ఈ అక్రమాలపై ఎంక్వైయిరీ వేయించి...దోషులకు శిక్షపడేలా చూస్తామని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో భవానీపురం ఎస్ కన్వేన్షన్ ఫంక్షన్ హాల్ లో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ హాజరైయ్యారు. కేశినేని శివనాథ్ కి బ్రాహ్మణ సంఘ నాయకులు తొమ్మిది అంశాలతో కూడిన అభ్యర్ధన ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో ఆలయాలపై చాలా దాడులు జరిగాయి. కానీ ఏ నాయకుడు వాటిని ఖండించలేదన్నారు. బ్రాహ్మణులు చాలా తెలివైన వారు, విజ్ఞానవంతులు. తల్లిదండ్రుల తర్వాత నమస్కరించేది మీకే అన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి కేంద్రమంత్రిగా చేసిన సుజనా చౌదరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయటం అదృష్టం. అన్ని సమయాల్లో సనాతన ధర్మం గెలవాలి. ఈ నియోజవర్గానికి నారా భువనేశ్వరిని తీసుకువస్తానని కేశినేని శివనాథ్ మాట ఇచ్చారు. కప్పగంతుల శివప్రసాద్, బుచ్చి రామ్ ప్రసాద్ , అంబటిపూడి హైమవరప్రసాద్, పొన్నపల్లి గణపతి శాస్త్రి,.లంకా శివనాందశర్మ, యనమండ మల్లయ్య శాస్త్రి , మొక్కపాటి శ్రీనివాస్, అవధాని పల్లి శివ పాల్గొన్నారు.

## దామినేడు మురికి కూపంలో ప్రజలు కష్టాలు

- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ఎమ్మెల్యే - టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి ఫైర్

చంద్రగిరి (చైతన్యరథం): దామినేడు ఇందిరమ్మ ఇళ్లు మురికి కూపంలో కొట్టుమిట్టాడుతుందని, ప్రజల కష్టాలు, బాధలు పట్టించుకునే వారు కరువయ్యారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, దామినేడు ఇందిరమ్మ గృహాల్లో పులివర్తి సుధారెడ్డి మహిళలతో కలిసి మహిళా శక్తికి అండగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని మహిళలు తెలిపారు. తాగునీరు, మురుగు నీటితో కలిసి కలుషితమైందని అన్నారు. గత్యంతరం లేక ఆ నీటినే వినియోగిస్తున్నామని కన్నీటిపర్యంతమైయ్యారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పటి నుంచి ఇప్పటి దామినేడులో పరిస్థితులు అలానే ఉన్నాయని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్లు ఖర్చు పెట్టామని పదే పదే చెప్పుకునే ఎమ్మెల్యే దామినేడు సమస్యలకు ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ప్రజలను ఓటర్లుగా కాకుండా మనుషులుగా చూడాలని హితవు పలికారు.



నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల బాధలు వదిలేసి, ఎర్రచందనం, ఇసుక, మట్టి, మఠం భూములు దోచేసి ఆస్తులు కూడబెట్టుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. గత నెల నా భర్త ప్రచారంలో భాగంగా దామినేడులో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి చలించిపోయారన్నారు. ఆయనే జెసిబిలు పెట్టి తాత్కాలిక శుభ్రం చేయించారని గుర్తు చేశారు. ఇక్కడి పరిస్థితులు మారాలంటే పులివర్తి నాని గెలుపు అవసరమని తెలిపారు. మే 13 న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి సుధారెడ్డి కోరారు.

## కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్



**విజయవాడ (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ ప్రజల్ని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం విజయవాడలోని 64వ డివిజన్ రమణయ్య కొట్టు సెంటర్ నుంచి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని బాబును తిరిగి మళ్ళీ రప్పిద్దామని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు హెచ్చరిక

గుడివాడ (చైతన్యరథం): వైసీపీ నేతలు నోరు అదుపులోకి పెట్టుకోవాలని, లేదంటే రాబోయే రోజుల్లో అందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని టీడీపీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానిం చారు. శనివారం గుడివాడలోని ఆర్వో కార్యాలయానికి చేరుకున్న ఆయన ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ పై ఉన్న అభ్యంతరాలపై ఉన్న ఆధారాలను ఆర్వోకి సమర్పించారు. అనంతరం రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో, ఆధారాలు చూపాలని మాకు నోటీసులు ఇచ్చారని, నిన్న స్క్రూటీనిలో ఆర్వోకు ఇచ్చిన ఆధారాలనే నేడు తిరిగి అందజేశామని అన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని ప్రలోభాలకు లొంగి, తమ అభ్యంతరాలను ఆర్వో పరిగణలోకి తీసుకోలేదని, విజ్ఞత లేకుండా కొన్ని కుక్కలు మీడియా సమావేశం పెట్టి మొరుగుతున్నాయని, ఆధారాలు చూపాలని మాకు నోటీసు ఇచ్చారంటే దాని అర్థం ఏంటి? తప్పు జరిగినట్లు కాదా? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు ఇష్టుడేం మాట్లాడతారు. విజ్ఞత ఉండ బట్టే



నిబంధనల ప్రకారం వ్యవహరించామని, ఈ వ్యవహారం వారి ఆత్మ సాక్షికి వదులేస్తున్నామని అన్నారు. 20ఏళ్ల పాటు గుడివాడను కొడాలినాని సర్వ నాశనం చేశారని, నీ దరిద్రాన్ని వదిలించుకోవడానికి, గుడివాడ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కొడాలి నాని నామినేషన్‌పై పూర్తి ఆధారాలతో తాము అభ్యంతరం వ్యక్తం చేసిన ఆర్వో స్పందించలేదని రావి వెంకటేశ్వరరావు తెలిపారు. గుడివాడలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఈ విషయంలో ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని మాకు రక్షణ కల్పించాలని రావి వెంకటేశ్వరరావు కోరారు.



సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచారం వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు గురించి తెలియ చేసిన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిని విడదల రజనీ కిడ్నాప్‌పై విచారణ జరిపించండి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు టీడీపీ నేతల ఫిర్యాదు**



గుంటూరు (చైతన్య రథం): గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ చేయబోతున్న విడదల రజనీని అనే మహిళను గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల కిడ్నాప్ చేశారు. దీనిపై ఎన్నికల సంఘం అధికారులు దృష్టి సారించి విచారణ చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి మాజీమంత్రి నన్నపనేని రాజకుమారి, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 25వ తేదీన నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైన విడదల రజనీ అనే ఎస్సీ మహిళను వైసీపీ నేతలు, పోలీసులు కలిసి కిడ్నాప్ చేశారు. వైసీపీ అభ్యర్థి పేరు కూడా విడదల రజనీ కావడంతో వారే కుట్రపూరితంగా ఈ కిడ్నాప్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ప్రతీ పౌరుడికీ ఉంది. రాజ్యాంగం ప్రసాదించిన వారి హక్కులను కాలరాస్తూ ఎన్నికల్లో పోటీ చేయనీయకుండా చేయడం తీవ్ర మైన నేరంగా పరిగణించాలి. ఎస్సీ మహిళ అయినందునే ఈ కిడ్నాప్ కు పాల్పడ్డారు. దీనిపై సమగ్ర విచారణ జరిగి ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. అని వారు తమ లేఖలో పేర్కొన్నారు.

## ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అయితాబత్తుల ఆనందరావు**




**అమలాపురం (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబురాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు మంతెన సురేష్‌రాజు ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఎన్డీయే కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, దోచుకోవడం దాచుకోవడం తప్ప గడిచిన ఐదేళ్లలో వైసీపీ సాధించిందేమి లేదన్నారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యాలయ నిర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు, టీడీపీ, జనసే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బాబును మళ్ళీ రప్పిద్దాం... రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం

**- పిలుపునిచ్చిన టీడీపీ నాయకులు**



**పెదకూరపాడు (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి చంద్రబాబును మళ్ళీ రప్పిద్దాం.. ఏపీని అభివృద్ధి చేసుకుందామనే నినాదంతో శనివారం అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం మాట్లాడుతూ... ఇంటింటి ప్రచారంలో భాగంగా బాబుని మళ్లీ రప్పిద్దాం... మన నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌ని గెలిపిద్దాం అనే నినాదంతో ప్రచార కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహించాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతాంగ సమస్యలకు పరిష్కారం లభించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జగన్ పాలనలో ప్రజలకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ... టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఆర్.పి రమేష్, వడ్లమూడి అప్పారావు, బత్తుల శ్రీనివాసరావు, అచ్చంపేట మండల నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షుల, బూత్ కన్వీనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మే 1 తేదిన పింఛన్లను లబ్ధిదారుల ఇంటి దగ్గరే పంపిణీ చేయాలి

- ఏప్రిల్ నెలలో ఫించన్ల పంపిణీ జాప్యం చేసి శవరాజకీయాలకు దిగిన జగన్
- 5వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ఏప్రిల్ నెలలో కావాలనే పింఛన్ల పంపిణీలో జాప్యం చేసి శవ రాజకీయాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిగజారాడని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్లో శ్రీనురాజపురం అరుల్నగర్ కొండ ప్రాంతంలో శనివారం ఉదయం గద్దె రామ్మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు. ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. మే 1 తేదిన పింఛన్లను ఇంటి దగ్గరే పంపిణీ చేయాలని అలా చేయకపోతే దానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. ఫించన్ల నిధులను ఉంచకుండా మార్చి 16-30 తేదీల మధ్య రూ.13 వేల కోట్ల నిధులను తన సొంత కాంట్రాక్టర్లకు జగన్ మోహన్‌రెడ్డి దోచిపెట్టి పింఛన్లకు నిధుల కొరత పెట్టాడని చెప్పారు. రాష్ట్రంలోని అవ్వా, తాతల్ని ఎండల్లో సృహతప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని విపక్షాలకు అంటకట్టే శవ రాజకీయం చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలని జగన్మోహన్‌రెడ్డి కుట్రలు చేశాడని చెప్పారు. గత ఎన్నికల్లో లబ్ధి పొందడానికి సొంత బాబాయ్ వివేకాను చంపించి శవ రాజకీయం చేశాడని, కోడి కత్తి డ్రామాలాడి ఎన్నికల లబ్ధి పొంది రాష్ట్రాన్ని దోచుకున్నాడని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ధరల బాదుడు, ప్రభుత్వ నిధుల లూటీ, వివేకా హత్యలో తాడేపల్లి ప్యాలెస్ కుట్రల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికే పింఛన్ల పంపిణీ జాప్యమని అన్నారు. సచివాలయం సిబ్బందిని ఉపయోగించుకుని ఒక్క రోజులోనే ఫించన్ల పంపిణీ చేయవచ్చునని చెప్పారు. ఖజానాలో నిధులుంటే ఏప్రిల్ 1 తేదినే ఫించన్లు ఇవ్వవచ్చునని అన్నారు. ఫించన్ల పంపిణీపై ప్రతిపక్షాలు నిలదీసినప్పుడే ఫించన్ల పంపిణీ కార్యక్రమం మొదలైందని అన్నారు. ముఖ్యమంత్రి సెక్రటరీ ధనుంజయ్ రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ముఖ్యమంత్రి ప్రభావానికి లోనై పింఛన్ల పంపిణీని ఆలస్యం చేయకుండా మే1 తేదిన పింఛన్ల పంపిణీ ప్రారంభించాలన్నాడు. రాబోయే చంద్రబాబు ప్రభుత్వంలో పింఛన్లను రూ.4 వేలకు పెంచి ఇంటి దగ్గరకే అందలేస్తామని చెప్పారు. విభిన్న ప్రతిభావంతులకు నెలకు రూ.6 వేలు పింఛను ఇస్తామని, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్ళ వయస్సు వారికి కూడా పింఛన్లు అందిస్తామని చెప్పారు. చంద్రబాబునాయుడు నిర్మాణం చేసిన భవనాల్లో ఒక్క గదిని కూడా అదనంగా నిర్మాణం చేయకుండా జగన్ మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాలు పాలన చేశాడన్నారు. దసరార్, రంజాను, సంక్రాతికి రాజధాని వైజాగు మారుతుందని ప్రచారం చేశారని అన్నారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అమరావతి రాజధానిని కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం నగరంలో ఏ రోడ్డులో చూసిన ఇల్లు అద్దెకు ఇవ్వబడును అనే బోర్డులు కనిపిస్తున్నాయని అంటే అంత మంది ప్రజలు నగరాన్ని విడిచి వెళ్ళారన్నారు. నగరం నుంచి వెళ్ళిన వారిని తిరిగి నగరానికి వచ్చేలా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడికే మా ఓటు అని ప్రజల ముందుకు వచ్చి చెబుతు న్నారన్నారు. డివిజన్ అధ్యక్షులు నందిపాటి దేవానంద్ మాట్లాడుతూ .. గద్దె రామ్మోహన్ నిరంతరం ప్రజా సేవకే అంకితమ య్యాడన్నారు. గత ఐదు సంవత్సరాలుగా తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదన్నారు. గత టీడీపీ హాయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గద్దె రామ్మోహన్ మూడో సారి ఎమ్మెల్యేగా, కేశినేని శివనాథ్‌ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తాడి రంకుతల, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, దోమకొండ రవి, షేర్, షరీఫ్, కోడూరు సుబ్రమణ్యం, దాన ముళ్ళ అంజనేయులు, లవంగి మరియమ్మ, తాళ్ళూరి రామకృష్ణ, యలమంచలి రాజేష్ తదితరులు ఉన్నారు.

## జగన్ రెడ్డి ఐదేళ్ళ పాలనపై కూటమి నేతల ఛార్జ్ షీట్ విడుదల



**నందిగామ (చైతన్యరథం):** వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలంతా నరకయాతన అనుభవించారని నందిగామ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య విమర్శించారు. శనివారం టీడీపీ-జనసే-బీజేపీ నేతలతో కలసి జగన్మోహన్ రెడ్డి నిర్వాకాలపై ఛార్జ్ షీట్ విడుదల చేసారు. ఈ మేరకు సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదేళ్ళుగా విధ్వంస పాలన సాగిందని తెలిపారు. అడుగడుగునా అరాచకం రాజ్యమేలిందన్నారు. ఐదేళ్ల నరకానికి, ప్రజలు పడుతున్న సమస్యలకు చెక్ పెట్టే సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఏ ఒక్కరి జీవితంలో మార్పు వచ్చింది లేదు ఏ ఒక్కరికీ న్యాయం జరిగింది లేదు, ఏ వర్గానికీ, కుటుంబానికీ న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి చిచ్చుపెట్టారన్నారు. కశ్మీర్ మాదిరి పరిస్థితులు తెచ్చారన్నారు. ఇటు నందిగామలో మొండితోక వసూల్ బ్రదర్స్ అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయిందన్నారు. అవినీతి, అరాచకాలు, నవమోసాలు చేసే మాయగాళ్లు అవసరమా ? ఇలాంటి ప్రభుత్వం అవసరమా ? అని ప్రశ్నించారు.

సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా కూటమిగా మీ ముందుకు వచ్చాం. రాష్ట్రాన్ని నిలబెట్టుకోవడానికి, ప్రజలను గెలిపించుకోవడానికి, మన బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే గత ఐదేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. సామాన్యుడు కడుపు నిండా తిండి తినే పరిస్థితి లేదు. ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయి. పన్నులు పెరిగాయి. చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు ఉన్నాయా? జగన్ జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? రాష్ట్రంలో యువతకు జాబు రావాలి అంటే కచ్చితంగా కూటమి ప్రభుత్వం రావాల్సిందేనని నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జగన్ ఐదేళ్ల పాలన అవినీతి, అక్రమాలపై ఎన్డీయే కూటమి నేతలు ఛార్జ్ షీట్ విడుదల చేసారు.

## తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు మేలు

**- నెహ్రూ కుమార్తె తోట సునీత**



**జగ్గంపేట(చైతన్యరథం) :** జగ్గంపేట నియోజవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జ్యోతుల నెహ్రూకు సైకిల్ గుర్తుపై ఓటు వెయ్యాలని, కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు గాజు గాజు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని నెహ్రూ కుమార్తె తోట సునీత కిర్లంపూడి మండలంలో శృంగారాయుని పాలెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జ్యోతుల నెహ్రూ కు ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించడం జరిగింది. జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నెహ్రూ, జనసేన ఎంపీ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్ విజయం అందరికీ అవసరమని ప్రజలకు వివరించారు. అదేవిధంగా టిడిపి జనసేన ఉమ్మడి మేనిఫెస్టో లో భాగంగా సూపర్ సిక్స్ ద్వారా ప్రతి వర్గానికి మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకున్న ప్రతి ఒక్కరికి అమ్మవడి వస్తుందని నమ్మబలికిన వైసీపీ గెలిచిన తర్వాత మాట తప్పారని ఆమె అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందిని చదివించుకోవచ్చని చదివించిన ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15,000 రూపాయలు అందించబడునని ఆమె వివరించారు. అదే అదే విధంగా యువగళం ద్వారా నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, రైతు భరోసా వంటి పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అరాచకపాలన అంతం...మా కూటమి పంతం

## - జగన్ ప్రభుత్వంపై జగ్గయ్యపేటలో ఛార్జ్‌షీట్ విడుదల చేసిన కూటమి నేతలు



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** ఐదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన అనంతరం జగన్ 2024 ఎన్నికలలో "మరొక్క ఛాన్స్" అనే మాట వింటుంటే ప్రజల వెన్నులో వణుకు పుడుతోందని, 2019 ఎన్నికలలో నాటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి వాడిన "ఒక్క ఛాన్స్" అనే పదం ప్రజలకు పందేళ్ల తరువాత కూడా మరచిపోలేని అతి పెద్ద ప్రతికూల అనుభవం మిగిల్చిందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. శనివారం జగ్గయ్యపేట ఎన్డీయే ఛార్జిషీట్ ను కూటమి నేతలతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ... ఐదేళ్ల జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడడంతో పాటు బడుగుబలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అణగదొక్కబడ్డారని అన్నారు. నమ్మి ఒకసారి వైసీపీకి ఓటేస్తే రాష్ట్రం మూడు దశాబ్దాలు అభివృద్ధిలో వెనక్కి పోయిందని, మరోసారి ఓటేస్తే రాష్ట్రం పరిస్థితి ఏంటోనని ఆలోచిస్తేనే సర్వత్రా వణికిపోతున్నారని అన్నారు. అధికారమే లక్ష్యంగా గత ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అవినీతి, అరాచకం, విధ్వంసం, కబ్జాలు, దోపిడీలతో ప్రజల జీవితాలను భ్రష్టుపట్టించారు. ఆస్తుల కల్పన గురించిన కనీస ఆలోచన కూడా లేకుండా రూ.13 లక్షల కోట్ల అప్పుల మూటను ప్రజల నెత్తిన గుదిబండలాగా తగిలించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే సొంతం అయ్యిందని ధ్వజమెత్తారు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.10 లక్షల భారం మోపాడు. అమ్మఒడికి రూ.10 వేలు ఇచ్చి నాన్న బుడ్డీలో రూ.లక్ష కొట్టేస్తున్నాడు. విషపూరిత మద్యం పోసి 35 లక్షల మంది పేదల్ని జబ్బులపాలు చేశాడు. అందులో 30 వేల మంది ప్రాణాలు తీశాడు. వారి భార్యల మాంగళ్యాలు మంటగలిపాడు. అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు, చంద్రన్నబీమా, నిరుద్యోగభృతి, రైతు రుణమాఫీ, విదేశీ విద్య, ఆదరణ లాంటి 100కి పైగా టీడీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలను జగన్‌రెడ్డి రద్దు చేశాడు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించాడు. నవరత్నాలు నవమోసాలయ్యాయి. మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుతా, కరెంటు ఛార్జీలు తగ్గిస్తా, 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా, 25 లక్షల ఇళ్లు నిర్మిస్తా, టిడ్కో ఇళ్లకు రుణాలు రద్దు, లీటరు పాలకు రూ.4 బోనస్, అంగన్వాడీ, ఆశా, హోంగార్డులకు తెలంగాణ కంటే రూ.1000 అధనంగా ఇస్తా, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో పీఆర్సీ, డీఏ అమలు, సీపీఎస్ రద్దు చేస్తానన్న హామీలపై జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడు. పాదయాత్ర, మేనిఫెస్టోలో 730 హామీలిచ్చి అందులో 85% అమలు చేయలేదు. పైగా 99శాతం హామీలు అమలు చేశానని పదేపదే అబద్దాలు చెబుతూ ప్రజల్ని మోసం చేస్తున్నాడు.

జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ... రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తిగా గాలికొదిలేశాడని అన్నారు. కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం అని కులాల కుంపట్లు, మత విద్వేషాలు, ప్రాంతాల మధ్య చిచ్చు రేపారని మండిపడ్డారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ సర్కార్ హామీ మారిచి ఉద్యోగులను బానిసలుగా చూస్తున్నారు. 2019లో మ్యానిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం అవినీతి అంబరాన్ని తాకించారని, పేదలకు బిస్కెట్ ఇచ్చి జగన్ మాత్రం ఇంట్లో బంగారు బిస్కెట్లు పేర్చుకుంటున్నారని ధ్వజమెత్తారు.

ఎన్టీఆర్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అన్నెపగా ప్రఫుల్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల పేదలకు 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇస్తే, జగన్ ప్రభుత్వం అటకెక్కించింది. విశ్వసఘాతుకానికి జగన్ బ్రేడ్ మార్క్ అని చెప్పడానికి వివేకా హత్య, హామీల అమలుపై మాట తప్పిన ఈ జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు బంగారు బాట కావాలంటే కూటమి అధికారంలోకి రావాలి



- నంద్యాలలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు
- జగన్ మూసేసిన అన్నాక్యాంటీన్లు మళ్లీ తెరుస్తాం
- ప్రజావేదికను కూల్చి విధ్వంసానికి తెర లేపిన జగన్

**నంద్యాల (చైతన్యరథం):** మన భవిష్యత్తు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బంగారు బాట కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తీసుకురావాలని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. స్థానిక పద్మావతి నగర్ నందు కాటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నేరవాటి నందబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎండి ఫరూక్ నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎండి ఫరూక్ మాట్లాడుతూ... జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమిలేదన్నారు. దోచుకో... దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. సుందరీకరణను అభివృద్ధి అని భ్రమకల్పించిన శిల్పా కుటుంబానికి కళ్లు తెరిపించేలా తాము అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. నంద్యాల ఎమ్మెల్యే నిధులను సక్రమంగా వినియోగించకపోగా నగర పాలక సంస్థ సాధారణ నిధులతో మన నంద్యాల నగరంలో అనాలోచిత పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసారని ఆరోపించారు. టీడీపీ హయాంలో మంచి పాలన జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు. జగన్ మూసేసిన అన్న క్యాంటీన్లను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ తెరచి పేదలకు అంకితం చేస్తామన్నారు. నాసిరకం మద్యంతో అనేక కుటుంబాలను రోడ్డున పడేసారని ఆరోపించారు. నంద్యాల నగరాన్ని తెలుగుదేశం పార్టీ ఏనాడో అభివృద్ధి చేసిందని, వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత చేసిందేమీ లేదన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉండి నంద్యాల నగరానికి ఏమీ చేయలేని వ్యక్తులు కూడా ఈరోజు నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తనపై పసలేని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బీసీ కులాలను విడదీసి ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ల ద్వారా ఏ ఒక్క బీసీకి మేలు జరగలేదన్నారు. అసలు ఆ కార్పొరేషన్లు ఎందుకు పెట్టారో అర్థం కాలేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభించి విధ్వంసం పాలనకు తెరలేపిందన్నారు. అధిక ధరలు, పన్నులతో పేద ప్రజలపై అధిక భారాలు మోపారని మండిపడ్డారు. టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు , బలిజ సంఘీయులు , కాటన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మే 1న ఇళ్ల వద్దనే పెన్షన్లు అందించాలి

- జగన్ రెడ్డి పింఛన్ దారులతో డ్రామాలాడితే సహించం
- వృద్ధుల ప్రాణాలతో ఆడుకునే హక్కు జగన్ రెడ్డికెవరిచ్చారని నిలదీసిన వర్ల కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం):** పెన్షన్ల పంపిణీ పేరుతో వృద్ధులు, దివ్యాంగుల ప్రాణాలతో చెలగాటం ఆడే హక్కు జగన్ రెడ్డికి ఎవరిచ్చారని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. ఈ మేరకు తోట్లవల్లూరు మండలం గురువిందపల్లి, చిన్నపులిపాక, బొడ్డపాడు, రోయ్యూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోయ్యూరు గ్రామంలో వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. అందరికీ కండువాను కప్పి వర్ల కుమార్ రాజా సాదరంగా ఆహ్వానించారు. కుమార్ రాజా మాట్లాడుతూ గత నెల పెన్షన్లు ఇళ్ల వద్దనే ఇవ్వాలని ఎన్నికల సంఘం చెప్పినా వినకుండా పెన్షన్ దారులతో ర్యాలీలు చేయించి వారి ప్రాణాలు తీశారు. మళ్లీ అదే తరహాడా డ్రామాలాడేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరనిహెచ్చరించారు. ఎన్నికల విధులకు వాలంటర్లను మాత్రమే దూరం పెట్టమంటే.. అసలు పెన్షన్లే ఆపేయమని చెప్పారన్నట్లుగా డ్రామాలాడారని మండిపడ్డారు. పేదలకు పెన్షన్లు తీసుకొచ్చిందే తెలుగుదేశం ప్రభుత్వం. రూ.200 ఉన్న పెన్షన్ మొత్తాన్ని రూ.2000 చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. చంద్రబాబుది. కానీ, జగన్ రెడ్డి ఐదేళ్లలో పెంచింది రూ.750 మాత్రమేనన్నారు. అలాంటి దగాకోరు పెన్షన్ల విషయంలో చంద్రబాబుపై నిందలేయాలనుకోవడం హాస్యాస్పద మన్నారు. అధికారంలోకి వస్తే రూ.3000 పెన్షన్ ఇస్తానని జగన్ రెడ్డి మొన్న మోసం చేశాడు. ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా పెన్షన్లను 2028 వరకు పెంచబోనని చెప్పి పేదల పట్ల, పెన్షన్ దారుల పట్ల తన చిత్తన్న చూపును బయటపెట్టుకున్నాడని వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దగాకోరు జగన్ రెడ్డిని గద్దె దించి రాష్ట్రం నుండి తరిమే వరకు ప్రజలంతా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్,రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర నాయకులు చింతపల్లి వెంకటేశ్వర రావు,మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్,మండల కార్యదర్శి లుక్కా రేణుక రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు లక్క రమణ, ఉప్పులూరి గోపాల్ కృష్ణ, నిమ్మగడ్డ రాకేష్,సూర్య పవన్, మాజీ సర్పంచ్ లక్క ఓంకార్,మోర్ల శ్రీనివాస్,గుమ్మడి కోటేశ్వరరావు, కాగిత శ్రీనివాసరావు,బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివ శంకర్,నియోజకవర్గ బీసీ అధ్యక్షులు వీరంకి పరుశురాం,నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గోళ్ళ శివ, గరికపర్రు ఎంపీటీసీ నర్రా అప్పారావు, అప్పారావు, ఉప్పులరి రాజశేఖర్, బిజెపి నాయకులు అశోక్, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ ప్రమాభిమానాలకు జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటాను

- యువతకు ఉద్యోగ అవకాశం రావాలంటే కూటమికే ఓటు
- ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్



**మైలవరం (చైతన్యరథం):** గత ఐదేళ్లుగా మీరు నాపట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలు నేను వెలకట్టలేనని, జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటానని ఎన్నికల ప్రచారంలో వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాదు సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రెడ్డిగూడెం మండల పరిధిలోని రుద్రవరం గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. ఇక్కడ జరుగుతున్న పోటీ సామాన్యుడు అని చెప్పుకుంటున్న వ్యక్తికి ... నామధ్య కాదు. సాక్షాత్తూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కి నాకు మధ్య పోటీ ఇక్కడ జరుగుతున్న ఎన్నికల పోటీ ఇప్పటికే ఇద్దరు సమన్వయకర్తలు ఏర్పాటు చేసిన జగన్ కొత్తగా మరో కృష్ణుడిని కూడా రంగంలోకి దింపారు. రాష్ట్రంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం టీడీపీ మహాకూటమికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే గా మీ అందరివాడినైన వసంత కృష్ణ ప్రసాదు అనే నాకు ఎంపి గా కేశినేని శివనాథ్‌కి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమికి అధికారం.. మన భవిష్యత్తు బంగారం

- ఆలోచించండి... కూటమిని గెలుపించండి
- అధికార ప్రజా ప్రతినిధులు నగరాభివృద్ధికి చేసింది శూన్యం
- రోడ్డంతా పూల వర్షం... హారతులతో ఘన స్వాగతం
- భారీ జన సందోహంతో ముందుకు సాగిన ఆదిరెడ్డి.. పురంధేశ్వరి
- వైకాపా నుంచి టీడీపీలోకి భారీ చేరికలు



**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** మన భవిష్యత్తు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బంగారు బాట కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాజమండ్రి పార్లమెంట్ కూటమి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. స్థానిక 45.. 46.. 47.. 48.. 49 డివిజన్లో శనివారం వారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ తదితరులతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ... అభివాదం చేసుకుంటూ రోడ్ షో చేశారు.

**ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ..** జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమిలేదన్నారు. దోచుకో... దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. సుందరీకరణను అభివృద్ధి అని భ్రమకల్పించిన ఎంపీ మార్గాని భరత్ రామ్ కళ్ళు తెరిపించేలా తాము అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. భరత్ రామ్ తన ఎంపీ నిధులను సక్రమంగా వినియోగించకపోగా నగర పాలక సంస్థ సాధారణ నిధులతో మన రాజమహేంద్రవరం నగరంలో అనాలోచిత పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసారని ఆరోపించారు. టీడీపీ హయాంలో మంచి పాలన జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు. జగన్ మూసేసిన అన్న క్యాంటీన్లను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ తెరచి పేదలకు అంకితం చేస్తామన్నారు. నాసిరకం మద్యంతో అనేక కుటుంబాలను రోడ్డున పడేసారని ఆరోపించారు.

రాజమహేంద్రవరం నగరాన్ని తెలుగుదేశం పార్టీ ఏనాడో అభివృద్ధి చేసిందని, వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందని, అటువంటి మంచి పాలన కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లు వేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలను కోరారు.

**ఎంపీ అభ్యర్థిని దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ..** స్థానికులై... ప్రజా ప్రతినిధిగా ఉండి రాజమండ్రి నగరానికి ఏమీ చేయలేని వ్యక్తులు కూడా తనను స్థానికేతురాలు అంటూ సంభోదించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తనపై పసలేని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బీసీ కులాలను విడదీసి ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ల ద్వారా ఏ ఒక్క బీసీకి మేలు జరగలేదన్నారు. అసలు ఆ కార్పొరేషన్లు ఎందుకు పెట్టారో అర్థం కాలేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభించి విధ్వంసం పాలనకు తెరలేపిందన్నారు. అధిక ధరలు, పన్నులతో పేద ప్రజలపై అధిక భారాలు మోపారని మండిపడ్డారు. గోదావరి ప్రక్షాళన కోసం కేంద్రం నిధులు కేటాయిస్తే ఏం చేశారు ప్రశ్నించారు. వైకాపా పాలనలో పెరిగిపోయిన బ్లేడ్ బ్యాచ్... గంజాయి బ్యాచ్ల కారణంగా రాత్రి 7 గంటలకే బయట తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజమండ్రి పట్ల తమకు పూర్తి అవగాహన ఉందని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. దాని కోసం సైకిల్ గుర్తు పై ఓటువేసి ఆదిరెడ్డి శ్రీనివాస్ ను ఎమ్మెల్యేగా, కమలం గుర్తు పై ఓటు వేసి తనను ఎంపీ గా గెలుపించాలని కోరారు.

**ఆయా డివిజన్ల నుంచి 500 చేరిక**

ఆయా డివిజన్లలో భారీ రోడ్ షో నిర్వహించగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. వైఎస్సార్సీపీకి చెందిన 45వ డివిజన్ కు చెందిన విజ్జన మధుతన అనుచరులు, 46వ డివిజన్ కు చెందిన బొచ్చా రమణ తన అనుచరులు, 49వ డివిజన్ కు చెందిన మరియమ్మ తన అనుచరులు మొత్తం 500 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, ఆదిరెడ్డి శ్రీనివాస్, దగ్గుబాటి పురంధేశ్వరి, గన్ని కృష్ణ, అత్తి సత్యనారాయణ, నగర టీడీపీ అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ లు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ తదితరులు కండువాలు వేసి కూటమిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## అత్మస్తుతి పరనిందలా వైసీపీ మేనిఫెస్టో

– మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలతో పోల్చి అపచారం చేస్తున్న జగన్

– టీడీపీ అధినేత చంద్రబాబుతో మన్నవ మోహనకృష్ణ భేటీ



**గుంటూరు / హైదరాబాద్ (చైతన్యరథం):** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును శనివారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మన్నవ మోహనకృష్ణ హైదరాబాద్‌లో కలిశారు. చంద్రబాబు నివాసానికి వెళ్లిన మన్నవ మోహనకృష్ణ తాజా రాజకీయాలపై చర్చించారు. టీడీపీకి అంకిత భావంతో పనిచేసే నాయకుడు మోహనకృష్ణ అని అధినేత చంద్రబాబు అభినందించారని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సుచిత స్థానం కల్పిస్తామని చంద్రబాబు తనకు హామీ ఇచ్చారని మన్నవ ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

**ఏమాత్రం ఆకర్షణీయంగా లేని వైసీపీ మేనిఫెస్టో**

టీడీపీ గతేడాది విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల ముందు వైసీపీ 2024 మేనిఫెస్టో పూర్తిగా తేలిపోయిందని, ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త స్కీం లేకపోవడంతో వైసీపీ క్యాడర్ తీవ్ర అసంతృప్తిలో ఉందని మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. కూటమి హామీలతో పోల్చుకుంటే వైసీపీ 2024 మేనిఫెస్టో ఏ మాత్రం ఆకర్షణీయంగా లేదని అన్నారు. మేనిఫెస్టో విడుదల సందర్భంగా జగన్‌రెడ్డి ఒక గంటా 36 నిముషాలు ప్రసంగించారని, అందులో ఆత్మస్తుతి పరనింద తప్ప ప్రజలకు పనికొచ్చేదేమీ లేదన్నారు. మేనిఫెస్టోలో అంకెల గారడీ, అబద్ధాలు తప్ప మరేమీ లేదని మండిపడ్డారు. మద్యపాన నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానన్న జగన్... ఇప్పుడు ఏమొఖం పెట్టుకుని 2024 మేనిఫెస్టోని విడుదల చేసి ఓట్లు అడుగుతున్నావు? అని నిలదీశారు. ప్రతి సందర్భంలోనూ మాట తప్పను... మడమ తిప్పను అంటూ బీరాలు పలికే జగన్ రెడ్డి... అనునిత్యం మాట తప్పి మడమ తిప్పుతుంటాడని అన్నారు. మేనిఫెస్టో అంటే భగవద్గీత, ఖురాన్, బైబిల్ అంటున్న జగన్... మేనిఫెస్టో హామీలు 85 శాతం అమలు చేయకుండా పవిత్ర గ్రంథాలను అపరాచం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 95 శాతం హామీలు అమలు చేశానంటూ పచ్చి అబద్ధాలు చెబుతూ సీఎం స్థానం విలువ దిగజారుస్తున్నారని మోహనకృష్ణ ధ్వజమెత్తారు. అవ్వాతాతలకు మేనిఫెస్టోలో జగన్ మరోసారి షాకిచ్చాడని, 2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 మాత్రమే పింఛన్ పెంచుతానని హామీ ఇచ్చారంటే... మొదటి మూడేళ్ల అవ్వాతాతలకు మొండిచేయి చూపించబోతున్నాడని అన్నారు. అదే చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే 2024 ఏప్రిల్ నెలనుంచే పింఛన్ రూ.4000 అందించనున్నారని, తెలిపారు. రైతు భరోసా పేరుతో మరోసారి జగన్ రైతులకు టోకరా వేయబోతున్నాడని, రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతానని తన మేనిఫెస్టోలో చెప్పాడని, అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రైతుకు రూ.20,000 సాయం కింద అందిబోనున్నారని తెలిపారు. అమ్మఒడికి రూ.2 వేలు పెంచి ఒక బిడ్డకు మాత్రమే జగన్ రూ.15 వేలు ఇస్తుంటే... అదే చంద్రబాబు అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమది బిడ్డలు అంటే అంతమందికి రూ.15 వేలు చొప్పు అందిచనున్నారని తెలిపారు. ఇలా ఏపథకం చూసుకున్న టీడీపీ కంటే వైసీపీ ఏ ఒక్క పథకంలోనూ మిన్నగా ఇచ్చేదేమి లేదని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

## వైసీపీ పాలన పట్ల విసిగిపోయిన ప్రజలు

- నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు



**గుంటూరు (చైతన్యరథం):** వైసీపీ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత మోహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. శనివారం నియోజకవర్గంలోని రామిరెడ్డితోటకు చెందిన పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో ముందు శనివారం జగన్ విడుదల చేసిన వైసీపీ మేనిఫెస్టో ఎంతో పేలవంగా ఉందని అన్నారు. వైసీపీ పని అయిపోయిందని ప్రజలు ఏవరూ ఆ పార్టీని నమ్మడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయమని నసీర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్, వెంకట కోటయ్య, మల్లిఖార్జునరావు, వెంకటేశ్వరరావు, పెద్ద ఏసు, అశోక్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపు రాష్ట్ర ప్రగతికి మలుపు

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యాం చంద్ర శేషు



**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** ఎన్నికల ప్రచారంలో భాగంగా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మాట్లాడుతూ మ్యానిఫెస్టో వివరించారు. ఈసందర్భంగా దాసరిశేషు మాట్లాడుతూ చంద్రబాబు నాయుదు పవన్ కళ్యాణ్ నరేంద్రమోదీ నాయకత్వంలో ఏర్పడిన కూటమి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయిలు, 3 గ్యాస్ సిలిండర్లు, చదువుకునే ప్రతి బిడ్డకు 15000 అలాగే 50 సంవత్సరాలకే 4000 పెన్షన్ అందిస్తామని తెలిపారు. ప్రజలు స్వాగతం పలికే తీరు చూస్తుంటే ఈ ప్రభుత్వాన్నీ ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మండల రైతు అధ్యక్షులు ఎలికే ప్రసాద్, గ్రామ కార్యదర్శి తడికల దావీదు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, యడ్లపల్లి ఏడుకొండలు, ఊర్ని సూరిబాబు, కాగిత రాంబాబు, శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

